

సత్తి సత్తెమ్మ దినకర్మ లో ఎమ్మెల్యే హాజరు

నవతెలంగాణ- బాలానగర్

బాలానగర్ మండల పరిధిలోని గుండె డు మాజీ సర్పంచ్ నరసింహారెడ్డి మాతృమూర్తి సత్తి సత్తెమ్మ శుక్రవారం దినకర్మకు జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి హాజరయ్యారు.అనంతరం ఆయన మాట్లాడుతూ పది ఎకరాల లోపల ఉన్న రైతులకు మాత్రమే రైతు బంధు పథకం వర్తిస్తుందని పలువురు సూచనలు సలహాలు ముఖ్య మంత్రికి ఇచ్చారని ఆయన అన్నారు.ఎందుకు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మామిడి గుట్ట శంకర్ నాయక్ మాజీ అధ్యక్షుడు ఆది రమణారెడ్డి. సీనియర్ కాంగ్రెస్ నాయకులు వెంకటేశ్వర రెడ్డి.. వెంకట్ నాయక్. వివిధ గ్రామాలకు చెందిన మాజీసర్పంచులు ఎంపీటీసీలు పాల్గొన్నారు.

నవతెలంగాణ

మహబూబ్‌నగర్

శనివారం జూలై 13, 2024 | www.navatelangana.com

1

14 న "ధిక్కార " పుస్తక పరిచయ సభ

నవ తెలంగాణ మహబూబ్ నగర్

ఆధునిక సామాజికవేత్త, సంస్కర్త మహాత్మా జ్యోతిరావు పూలే గురించి 156 మంది కవులు రాసిన కవితా సంకలనం " ధిక్కార " పుస్తకాన్ని ఈ నెల 14 న ఆవిష్కరించనున్నట్లు పాలమూరు సాహితి అధ్యక్షులు డాక్టర్ భీంపల్లి శ్రీకాంత్ ఒక ప్రకటనలో తెలిపారు. మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని లుంబిని ఉన్నత పాఠశాలలో ఉదయం 10 గంటలకు జరిగే పుస్తకావిష్కరణ సభకు ప్రముఖ విద్యావేత్త, కవి కె.లక్ష్మణ్ గౌడ్ అధ్యక్షత వహిస్తారని, ముఖ్యఅతిథిగా తెలంగాణ సాహిత్య అకాడమీ పూర్వ అధ్యక్షులు జూలూరి గౌరీశంకర్ పాల్గొంటారని తెలిపారు. ప్రముఖ రచయిత, పబ్లిక్ ప్రాసిక్యూటర్ బెక్కెం జనార్దన్ గ్రంథాన్ని ఆవిష్కరిస్తారన్నారు. ఈ పుస్తకానికి సంపాదకులుగా వ్యవహరించిన ప్రముఖ కవి వనపట్ల సుబ్బయ్య, ప్రముఖ పరిశోధకులు డా. సంగిశెట్టి శ్రీనివాస్ లు పాల్గొంటారని, ప్రముఖ కవి డా. భీంపల్లి శ్రీకాంత్ పుస్తక పరిచయం చేస్తారన్నారు. ఈ కార్యక్రమానికి జిల్లాలోని కవులు, రచయితలు అధికసంఖ్యలో హాజరు కావాలని ఆయన కోరారు.

వన మహోత్సవ లక్ష్యం పూర్తి చేయాలి : కలెక్టర్

నవ తెలంగాణ - మహబూబ్ నగర్



వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా గ్రామ, మండలం ల వారీగా, వివిధ శాఖలకు కేటాయించిన లక్ష్యంను పూర్తి చేయాలని అధికారులను జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరం లో ఏర్పాటుచేసిన సమావేశంలో వనమహోత్సవం, అమ్మ ఆదర్శ పాఠశాల, ప్రజాపాలన కేంద్రాలు, మహిళా శక్తి కార్యక్ర మాల పై పంచాయతీ కార్యద ర్శులు,ఎంపి డి .ఓలు,ఎంపి ఓ లు, ఏపిఎంలు, మండల ప్రత్యేక అధికారులు,వివిధ శాఖల జిల్లా అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఇప్పటి వరకు 34 శాతం మాత్రమే మొక్కలు నాటే లక్ష్యం సాధించినట్లు తెలిపారు.వన మహోత్సవం కార్యక్రమం వనమహోత్సవం కార్యక్రమం లో బాగంగా జిల్లాకు కేటాయించిన లక్ష్యం లో ప్రగతి లో వెనుకబడి ఉందని తెలిపారు .పంచాయతీ, మండలం వారీగా వన మహోత్సవం కార్యక్రమం సమీక్షించి సూచనలించారు.జిల్లాలో 55లక్షల మొక్కలు నాటే లక్ష్యాన్ని నిర్ణీత వ్యవధిలోగా వేగవంతంగా పూర్తి చేయాలన్నారు.గత 10 సంవత్సరాలలో మొక్కలు నాటిన ప్రాంతాలను క్షేత్ర స్థాయిలో సందర్శించి మొక్కలు ఎన్ని బతికి ఉన్నాయని,ఎన్ని చని పోయాయి పరిశీలించాలని సూచించారు.జిల్లాలో మొక్కలు నాటేందుకు రెడీగా ఉన్నాయని తెలిపారు. వర్షాలు కురుస్తున్నందున మొక్కలు నాటే లక్ష్యం వేగవంతం చేయాలని అన్నారు. వన మహోత్సవంలో విరివిరిగా మొక్కలు నాటి పూర్తిస్థాయిలో లక్ష్యాన్ని మున్సిపల్ అధికారులకు,ఎంపీడీవోలకు,జిల్లా అధికారులకు కేటాయించిన లక్ష్యాలను పూర్తి చేయుటకు పక్కా యాక్షన్ ప్లాన్ రూపొందించి మొక్కలు నాటే ప్రదేశాలను గుర్తించి లక్ష్యం పూర్తి చేయాలని ఆదేశించారు. అలాగే ప్రతి శుక్రవారం డ్రైడే నిర్వహించాలని ఆదేశించారు.గ్రామంలో పారిశు ధ్య కార్యక్రమాలు నిర్వహణ పంచాయతీ కార్యదర్శుల ప్రాథమిక విధి అని తెలిపారు.పరిసరాలు పరిశుభ్రంగా ఉంటే వ్యాధులు వ్యాప్తి చెందవని,దోమలు వృద్ధి చెందకుండా నాలాల్లో మురుగు నీరు ప్రవహించేలా క్లీన్ చేసుకోవాలని ఆదేశించారు.కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్,జెడ్పీసీఓ, ఈఓ రాఘవేంద్ర రావు,జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా.కె.కృష్ణ,జిల్లా మలేరియా అధికారి డా.భాస్కర్ నాయక్,డి.ఆర్ డి ఓ నర్సింహులు, జిల్లా విద్యాశాఖ అధికారి రవీందర్, జిల్లా ఫారెస్ట్ ఆఫీసర్ సత్య నారాయణ, మున్సిపల్ అధికారులు, ఎంపీడీవోలు అధికారులు పాల్గొన్నారు.

18న అప్రెంటిషిప్ మేళా

నవ తెలంగాణ- మహబూబ్ నగర్



జిల్లా కేంద్రంలోని ఇంటర్ ఒకేషనల్ జూనియర్ కళాశాలలో ఈ నెల 18 తేదీ గురువారం ఉదయం 10 గం. నుండి సాయంత్రం 5 గం.ల వరకు అప్రెంటిషిప్ మేళా నిర్వహించనున్నట్లు జిల్లా ఇంటర్మీడియట్ అధికారి డా. శ్రీధర్ సుమన్ తెలిపారు. శుక్రవారం నవతెలంగాణతో మాట్లాడుతూ ఈ అప్రెంటిషిప్ మేళాలో మహబూబ్ నగర్ జిల్లా తో పాటు ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా కు చెందిన వనపర్తి, నారాయణపేట్, గద్వాల, నాగర్ కర్నూల్ జిల్లాల్లో ఒకేషనల్ విద్య పూర్తి చేసుకున్న విద్యార్థులందరూ పాల్గొనాలని సూచించారు. ఒకేషనల్ మేళా గురించి పూర్తి వివరాలు డీఐఈఓ తెలియజేసారు. ఇంటర్ బోర్డు, ఒకేషనల్ విభాగం వారి ఆదేశాల మేరకు ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా కు చెందిన కళాశాలల ఒకేషనల్ సిబ్బంది మరియు ప్రిన్సిపాళ్ళు,సంబంధిత విద్యార్థులకు తగు సమాచారం అందించి ప్రోత్సహించాలని అన్నారు. ఒకేషనల్ ప్రభుత్వ లేదా ప్రైవేటు జూనియర్ కళాశాలల్లో విద్యాభ్యాసం పూర్తి చేసుకున్న విద్యార్థినీ విద్యార్థులు వివిధ పరిశ్రమలు, హాస్పిటళ్లు, సంస్థల ఉద్యోగాల్లో చేరడానికి ఇదొక మంచి అవకాశం అని అన్నారు. ఈ అప్రెంటిషిప్ మేలాను ప్రతీ ఒక్క ఒకేషనల్ విద్యార్థి సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. కళాశాలల ప్రిన్సిపాళ్ళు, అధ్యాపకులు తగు సర్వేలు నిర్వహించి ఎక్కువ మంది విద్యార్థులకు ఉపాధి అవకాశాలు పెంపొందేలా కృషి చేయాలని అన్నారు. ఒకేషనల్ లెక్చరర్లు బోధనతో పాటు ఉపాధి అవకాశాల పై దృష్టి సారించాలని సూచించారు. మెడికల్, పారామెడికల్, ఇంజనీరింగ్, కామర్స్ రంగాల్లో విద్యార్థులు రాణించడానికి ఇదొక సదవకాశంగా భావించవచ్చని పేర్కొన్నారు. ఒకేషనల్ జూ. కళాశాల ప్రిన్సిపాల్ గోపాల్ మరియు సీనియర్ లెక్చరర్ నందూరి శ్రీనివాస్ గారి ఆధ్వర్యంలో అప్రెంటిషిప్ మేలా నిర్వహించబడుతుందని ఈ మేళాకు సంబంధించిన పూర్తి సమాచారాన్ని కళాశాల ప్రిన్సిపాల్ గోపాల్ 7013838794 ద్వారా పొందవచ్చని తెలిపారు.

'పౌష్టిక ఆహారంతోనే ప్రజలు ఆరోగ్యం '

నవ తెలంగాణ- మిడ్జిల్



ప్రజలందరూ పౌష్టికాహారం తీసుకుంటేనే ఆరోగ్యంగా ఉంటారని వ్యక్తిగత ,పారిశుభ్రత ప్రతి ఒక్కరు పాటించాలని క్షయ వ్యాధి సోకిన వ్యాధిగ్రస్తులు పౌష్టిక ఆహారం ప్రతిరోజూ తీసుకోవాలని డాక్టర్ శివకాంత్ అన్నారు. శుక్రవారం మండలంలోని కొత్తపల్లి గ్రామంలో వస్పుల, రాణి పేట, కొత్తపల్లి గ్రామాల సబ్ సెంటర్ పరిధిలోని గ్రామాల ప్రజలకు క్షయ వ్యాధి పరీక్షలు నిర్వహించారు. మొత్తం 150 మందికి 122 మందికి ఎక్స్రేలు 30 మందికి తెమడ పరీక్షలు నిర్వహించినట్లు ఆయన తెలిపారు. క్షయ వ్యాధి సోకిన వారు కుటుంబంలో కలిసి ఉండకుండా ప్రత్యేక రూములో ఉండాలని సూచించారు. వారానికి మించి దమ్ము, దగ్గు , వస్తే వెంటనే వైద్య సిబ్బందిని సంప్రదించాలని సూచించారు. ప్రతిరోజు గ్రామంలో ఆశ వర్కర్లు తిరగాలని గ్రామంలో మురుగునీరు నిలవకుండా ప్రజలు చూసుకోవాలని తెలిపారు. క్రార్యక్రమంలో డాక్టర్ అనూష, ఐసిఎంఆర్ టీం కిరణ్, నందిని, తిమ్మలు, హెల్త్ అసిస్టెంట్లు దేవయ్య ,జంగయ్య ,సంపత్ కుమార్,,ఏఎస్ఎంలు అంజాలమ్మ,జ్యోతి , పారిజాత ఆశా కార్యకర్తలు స్వర్ణలత ,చంద్రకళ, స్వప్న, సంతోష ,కవిత వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

26న ఉర్సు షరీఫ్ ఉత్సవాలు

నవ తెలంగాణ - మహబూబ్ నగర్



ఈనెల 26వ తేదిన జిల్లా కేంద్రం రామయ్య బౌలీలో హజ్రత్ షేక్ రఫియొద్దీన్ షా ఖాద్రీ దర్గా, షేక్ అబ్దుల్ రెహ మాన్ హుస్సేన్ షా ఖాద్రి షర్ఫీ ఉర్సు వేడుకలను ఘనంగా నిర్వ హిస్తున్నట్లు నిర్వా హకులు షేక్ బుర్హాన్ ఖాద్రీ షర్ఫీ తెలిపారు. జిల్లా కేంద్రంలోని జామీయ మజీద్ ఆవరణలో శుక్రవారం జుమా నమాజ్ అనంతరం ఉర్సు ఉత్సవాల పోస్టర్లను హైదరాబాద్ జామీయ నిజామియా యూనివర్సిటీ ప్రొఫెసర్ సయ్యద్ సఖీర్ అహ్మద్ ముఖ్య అతిథిగా హాజరై ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సైఫ్ ఖాద్రీ మాట్లాడుతూ ఆ రోజు రాత్రి 7 గంటలకు గంధోత్సవ వేడుకలు ఉంటాయని తెలిపారు. దర్గాలో పూలు, చాదర్లు సమర్పించి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహిస్తామని తెలిపారు. అదేవిధంగా యాదే హుస్సేన్ 9వ ధార్మిక సభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో దర్గా ముతవల్లీ షేక్ సైఫొద్దీన్ ఖాద్రీ షర్ఫీ, మహమ్మద్ నజీరుద్దీన్ నక్షబంది, మహమ్మద్ అబ్దుల్ ఖదీర్ ఖాద్రీ, మహ్మద్ మజహర్ షరీఫ్ ఖాద్రీ, ఆసిఫ్ షర్ఫీ, పర్వేజ్ మహమ్మద్, అబ్దుల్ వాసే మొహమ్మద్, మహ్మద్ జహీర్, సోహెల్ ఉర్ రెహమాన్, మొహమ్మద్ అజీజ్, సయ్యద్ సయిద్ తదితరులు పాల్గొన్నారు.

అన్నదాతల అభిప్రాయాల మేరకే

రైతు భరోసా



- తుది నిర్ణయం తీసుకోనున్న రాష్ట్ర ప్రభుత్వం
- వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు
- వనపర్తిలో క్యాబినెట్ సబ్ కమిటీ సమావేశం

నవ తెలంగాణ - మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి

పంట సహాయం ఏ విధంగా ఇస్తే బాగుంటుందనే అభిప్రాయం స్వయంగా రైతుల నుంచి తీసుకుంటున్నామని వ్యవసాయ, మార్కెటింగ్ సహకార శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. రైతు భరోసా అభిప్రాయ సేకరణలో భాగంగా క్యాబినెట్ సబ్‌కమిటీ శుక్రవారం వనపర్తి జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం సమావేశ మందిరంలో ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా రైతులతో విస్తృత స్థాయి సమావేశం నిర్వహించింది. మంత్రి తుమ్మల నాగేశ్వరరావుతోపాటు రెవెన్యూ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పర్యాటక ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ చిన్నారెడ్డి, ఉమ్మడి జిల్లా ఎమ్మెల్యేలు, జిల్లా కలెక్టర్లు హాజరయ్యారు. మండలాల వారీగా రైతుల అభిప్రాయాలను తీసుకున్నారు. అత్యధిక మంది రైతులు కుటుంబాన్ని ఒక యూనిట్‌గా తీసుకొని 10 ఎకరాల వరకు రైతు భరోసా ఇవ్వాలని కోరారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల మాట్లాడుతూ.. ప్రభుత్వం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నప్పటికీ వ్యవసాయ రంగాన్ని, చిన్న, సన్నకారు రైతులను కాపాడుకునేందుకు, రైతులకు ఇచ్చిన మాటను నిలబెట్టుకోవడానికి కృషి చేస్తుందన్నారు. రైతు భరోసాను ఏ విధంగా అమలు చేయాలి, ఎన్ని ఎకరాల వరకు ఇవ్వాలి, కౌలు రైతులకు ఏ విధంగా న్యాయం చేయాలనే విషయాలపై రైతుల ద్వారా అభిప్రాయం స్వీకరించి, శాసన సభలో పెట్టి అందరి ఆమోదంతో విధి విధానాలు ఖరారు చేస్తామని చెప్పారు. రైతు సంక్షేమం కోసం స్పష్టమైన కార్యాచరణతో ముందుకెళ్తామని చెప్పారు. వ్యవ సాయ క్షేత్రంలో కష్టాలకు ఓర్చి, చెమటోడ్చి పంట పండించే రైతుకు ప్రాధాన్యత ఇస్తామని తెలిపారు. సమావేశంలో నాగర్ కర్నూలు ఎంపీ డాక్టర్ మల్లు రవి, ఎమ్మెల్యేలు తూడి మేఘారెడ్డి, కె.రాజేష్ రెడ్డి, వంశీకృష్ణ, వాకిటి శ్రీహరి, మధుసూదన్ రెడ్డి, పర్ణిక రెడ్డి, అనిరుద్ రెడ్డి, కృష్ణ మోహన్ రెడ్డి, ఎమ్మెల్సీ కూచుకుళ్ళ దామోదర్ రెడ్డి, వ్యవసాయ శాఖ కమిషనర్ రఘునందన్‌రావు, మహబూబ్‌నగర్ కలెక్టర్ విజయేందిరా బోయి, వనపర్తి కలెక్టర్ సంచిత్ గంగ్వార్, నాగర్ కర్నూల్ కలెక్టర్ బాదావత్ సంతోష్, నారాయణ పేట కలెక్టర్ సిక్త పట్నాయక్, అదనపు కలెక్టర్లు, రైతులు, రైతు సంఘాల నాయకులు, వ్యవసాయ శాఖ అధికారులు పాల్గొన్నారు.

రైతులను రాజు చేయాలనే చిత్తశుద్ధి



ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్నా రైతులను రాజు చేయాలనే చిత్తశుద్ధితో ఇచ్చిన మాట నిలబెట్టుకోవడానికి ప్రభుత్వం కార్యాచరణ చేపడు తుందని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. వంద ఎకరాల భూస్వాములకు, పోరంబోకు, కొండలు, గుట్టలు, లే అవుట్లు అయిన వాటికి సైతం రైతు భరోసా ఇవ్వాలా.. వద్దా అనేది చెప్పాల్సిందిగా రైతులను కోరారు.

మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

10 ఎకరాల కంటే తక్కువ ఉన్న రైతులు 90 శాతం



ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో 10 ఎకరాల కంటే తక్కువ ఉన్న రైతులు 90 శాతానికి పైగా ఉన్నారని వారం దరికీ రైతు భరోసా కల్పించాల్సిన అవసరం ఉంది.

డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు

రైతులకు న్యాయం చేయడం కోసం ఒక నిర్దిష్ట కార్యాచరణ ప్రణాళిక : జూపల్లి



రైతులకు న్యాయం చేయడం కోసం ఒక నిర్దిష్ట కార్యాచరణ ప్రణాళికను రూపొందించాలని రైతు భరోసా అభిప్రాయ సేకరణ కార్యక్రమం చేపట్టాం

మంత్రి జూపల్లి కృష్ణారావు



పెండింగ్ స్కాలర్ షిప్, ఫీజురీయంబర్స్‌మెంట్స్ విడుదల చేయాలి

- ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు ఆర్ఎల్ మూర్తి
- తక్షణమే ముఖ్యమంత్రి స్పందించి పేద విద్యార్థులకు న్యాయం చేయాలి.



నవ తెలంగాణ -మహబూబ్ నగర్

తెలంగాణ ప్రభుత్వం మారిన విద్యార్థుల జీవితంలో ఎలాంటి మార్పులు లేవని, రాష్ట్రంలో ఉపకార వేతనాలు, ఫీజు రీయింబర్స్ మెంట్స్ తక్షణమే విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ ఎల్ మూర్తి డిమాండ్ చేశారు. శుక్రవారం మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలో చలో కలెక్టరేట్ వందల మంది విద్యార్థులతో ర్యాలీ నిర్వహించి కలెక్టర్ కార్యాలయంలో ధర్నా చేశారు. ఏఓకు వినతి పత్రం అందించారు. అనంతరం రాష్ట్ర అధ్యక్షులు. ఆర్. ఎల్ మూర్తి పాల్గొని మాట్లాడుతూ, గత ఆరేళ్ళ నుండి విద్యార్థులకు ఇవ్వవలసిన ఫీజులను ప్రభుత్వం చెల్లించడం లేదని ఆరోపించారు.ప్రభుత్వం విద్యార్థులు ఆందోళనలు చేసినప్పుడు టోకెన్లు జారీ చేయడం తప్ప ట్రెజరీల నుంచి ఒక్కరూపాయి కూడా నిధులు విడుదల చేయడం లేదని తెలిపారు.గత ఎన్నికల సభలలో కాంగ్రెస్ పార్టీ విద్యారంగం పైన అనేక హామీలు ఇచ్చిందని ఇప్పటివరకు ఏ ఒక్కటి కూడా అమలు చేయడం లేదని ఆరోపించారు.తెలంగాణ అభివృద్ధి అంటే బడుగు బలహీన వర్గాల విద్యార్థులు ఉన్నత చదువుల్లోకి రావడమే దీనికి నిదర్శనంగా నిలుస్తు ందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రాంతాలకు పోకు ండా తక్షణమే పెండింగ్ ఉపకార వేతనాలు విడు దల చేయాలని ఆయన డిమాండ్ చేశారు.లేనిచో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన నిర్వహి స్తామని హెచ్చరి ంచారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ప్రశాంత్ అధ్యక్షుడు భరత్, ఉపాధ్యక్షుడు నందు, శ్రీనాథ్, రాధిక,ఈశ్వర్, నాయకులు కార్తీక్, మధు, తదితరులు పాల్గొన్నారు.



అంగన్వాడీలకు రిటైర్మెంట్ బెనిఫిట్ ఇవ్వాలి :సీఐటీయూ

నవ తెలంగాణ- మహబూబ్ నగర్



కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అంగనావ్వాడీలో పదవి విరమణ పొందిన తరువాత వారికి అన్ని రకాల బెనిఫిట్స్ ఇవ్వాలని సీఐటీయూ రాష్ట్ర నాయకులు కే. గోపాల్, జిల్లా ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి కురుమూర్తి డిమాండ్ చేశారు. శుక్రవారం తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ ఎల్పర్స్ యూనియన్ సీఐటీయూ మహబూబ్ నగర్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో తెలంగాణ చౌరస్తాలో నిరాహార దీక్ష 7వరోజుకు చేరింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంగన్వాడీ టీచర్లు ఆయాల విషయంలో పోమ్మనాకుండ పొగబెట్టినట్లు కాంగ్రెస్, బీజేపీ ప్రభుత్వాలు అంగన్వాడీలకు రిటైర్మెంట్ బెనిఫిట్ ఇవ్వకుండా మోసం చేయడానికి ప్రయత్నిస్తున్నాయని ఆరోపించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం టీచర్ల కు 2 లక్షలు, హెల్పర్ కు లక్ష రూపాయలు పెన్షన్ ఇస్తామని జీవో 10 తెచ్చిందని ఎన్నికల నోటిఫికేషన్ వచ్చి ఆగిపోయిందని తెలిపారు. దీనికి నిరసిస్తూ 6వ తేదీ నుంచి ప్రాజెక్టు ముందు జిల్లా కేంద్రంలో నిరాహార దీక్షలు చేస్తున్నా మని గుర్తుచేశారు. తక్షణమే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించి అంగనావ్వాడీ టీచర్ల రెండు లక్షలు హెల్పలకు లక్ష రూపాయలు రిటైర్మెంట్ బెనిఫిట్ చివరి నెల జీవితంలో సగం పెన్షన్ ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు.లేనియెడల 15వ తేదీ ఎమ్మెల్యేల ఇండ్ల ముట్టడి కార్యక్రమం ఉంటుం దన్నారు. ఆ తదుపరి ప్రజాభవన్ ముట్టడిని చేసా మని వారు హెచ్చరించారు. కార్యక్రమం సత్యమ్మ, బాలమణి, పుష్పమ్మ సీఐటీయూ పట్టణ నాయకులు రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

గంజాయి నుంచి యువతను కాపాడుకుందాం

- జిల్లా ఎస్పీ డి. జానకి



నవతెలంగాణ-మహబూబ్ నగర్

రోజు రోజుకు పెరుగుతున్న గంజాయి నుంచి మా యువతను కాపాడుకుందామని జిల్లా ఎస్పీ డి జానకి అన్నారు. శుక్రవారం ఎస్పీ కార్యాలయంలో జిల్లాలోని కళాశాలల, పోలీసు అధికారులతో మత్తు పదార్థాల నియంత్రణ కోసం అవగాహన సదస్సు నిర్వహించే విధంగా ప్లాన్లు రూపొందించాలని ఆమె తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ మత్తు పదార్థాల నుండి యువతను కాపాడుకుందామని, యువతను చైతన్యం చేసే విధంగా అధికారులు కృషి చేయాలని ఎస్పీ పిలుపునిచ్చారు. మత్తు పదార్థాల నియంత్రణ తీసుకోవాల్సిన ముందస్తు చర్యలపై జిల్లాలో పోలీసు అధికారులు మరియు విద్యా సంస్థల అధికారులు కలసి పనిచేయాలన్నారు. గంజాయి అక్రమ రవాణా వలన భవిష్యత్తులో యువత ప్రమాదంలో పడుతుందన్నారు. మత్తు పదార్థాల బారిన పడి ఎంతోమంది యువత భవిష్యత్తు ప్రశ్నర్ధకంగా మారిందన్నారు. యువత జల్సా జీవితంతో పాటు సులభంగా డబ్బు సంపాదన కోసం అక్రమ మార్గంలో గంజాయి రవాణాకు పాల్పడుతున్నారని తెలిపారు. ఇలాంటి యువత పై ప్రత్యేక దృష్టి పెట్టాలని, అలాగే ప్రతి కాలేజీ లలో యాంటి డ్రగ్ కమిటీలను నియమించాలని తెలిపింది. ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో గంజాయితో ఇతర మత్తు పదార్థాలను గతంలో విక్రయాలు, రవాణా కు పాల్పడిన నేరస్తులతో పాటు, మత్తు పదార్థాలను వినియోగించే వ్యక్తుల సమాచారాన్ని సేకరించడంతో వారిపై నిరంతరం నిఘా కొనసాగించాలని ఆమె తెలిపారు.. .మాదకద్రవ్యాల అక్రమ రవాణా మరియు అమ్మకాల సమాచారాన్ని ఇవాలనుకునే వారు జిల్లా పోలీస్ కంట్రోల్ రూం నెంబర్ 8712659360కి గానీ drugfreembnr. police@ gmail.com కి సమాచారం ఇవ్వగలరు చేప్పారు.ఈ సమావేశంలో ఎక్సైజ్ అసిస్టెంట్ కమిషనర్ విజయ భాస్కర్ రెడ్డి, జిల్లా ఇంటర్మీడియట్ అధికారి, డీఎస్పీ వెంకటేశ్వర్లు, జి.వి.రమణా రెడ్డి, కళాశాలల ప్రిన్సిపల్స్,ఇన్‌స్పెక్టర్ గవర్నమెంట్ ప్రైవేట్ కళాశాలల ప్రిన్సిపల్స్ పోలీసు అధికారులు పాల్గొన్నారు.

ప్రభుత్వాస్పత్రుల్లో ప్రజలకు కార్పొరేట్ తరహా వైద్యం అందించాలి: ప్రజా సంఘాలు



నవతెలంగాణ- జడ్చర్ల

ప్రభుత్వాస్పత్రుల్లో ప్రజలకు కార్పొరేట్ తరహా వైద్యం అందించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు పి. జగన్ అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం మండల నాయకురాలు వసియా బేగం డిమాండ్ చేశారు.జడ్చర్ల మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ హాస్టల్లో ,ప్రభుత్వాస్పత్రులను సందర్శించారు.ఈ ససందర్భంగా వారు మాట్లాడుతూ సంక్షేమ హాస్టల్లో విద్యార్థి విద్యార్థులకు నోట్ బుక్స్ అందించాలన్నారు.ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రజలకు కార్పొరేట్ తరహా వైద్యం అందించాలన్నారు. ప్రభుత్వ వంద పడకల ఏరియా ఆస్పత్రిలో టాయిలెట్స్ శుభ్రంగా లేవన్నారు. అదేవిధంగా అత్యవసర వైద్యానికి సంబంధించిన డాక్టర్ కాళీ పోస్టులు భర్తీ చేయాలని కోరారు. వర్షాకాలం సీజన్ సందర్భంగా రోజువారీగా 1000 నుంచి 1500 మంది రోగులు ఆస్పత్రికి వస్తున్నారని వారికి పూర్తిస్థాయిలో వైద్యం అందించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు.ప్రభుత్వ ఆసుపత్రుల్లో మరియు సంక్షేమ హాస్టల్లో సమస్యలు పరిష్కారం కానీ ఎడల మిగతా ప్రజా సంఘా లను విద్యార్థి సంఘాలను కలుపుకొని పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్ర మాలు చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో వ్యవ సాయ కార్మిక సంఘం నాయకులు కార్యకర్తలు బొడ్డుపల్లి నరసింహ, పోషన్న, ఐద్వా మహిళా సంఘం నాయకులు కార్యకర్తలు వసియా బేగం. సంధ్యారాణి, యాదమ్మ, లలిత తదితరులు పాల్గొన్నారు.

ఎన్టీఆర్ మహిళా డిగ్రీ కాలేజీలో శుభ్రత పరిశుభ్రత

మహబూబ్ నగర్ : ప్రభుత్వ ఎన్టీఆర్ మహిళా డిగ్రీ, పీజీ కళాశాల ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు చే శుక్రవారం శుభ్రత పరిశుభ్రత కార్యక్రమం నిర్వహించినట్లు ప్రిన్సిపల్ డాక్టర్ విజయ్ కుమార్ తెలిపారు. పాలమూరు యూనివర్సిటీ ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ ప్రవీణ మేడం పచ్చదనం పరిశుభ్రత కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైనట్లు వారి వెల్లడించారు. బస్టాండ్ ప్రాంగణంలో పరిశుభ్రం చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ వర్షాకాలంలో వచ్చే వ్యాధుల బారిన పడకుండా ఆరోగ్యాన్ని కాపాడు కోవా లన్నారు.తగిన జాగ్రత్తలు పాటించాలని,ఆరోగ్యం, పరిరక్షణ, పరిశుభ్రత గురించి ఎన్ఎస్ఎస్ వాలంటీర్లకు మరియు బస్టాండ్ ప్రాంగణంలోని ప్రజలకు వివరించారు.ఈ కార్యక్రమంలో కళాశాల ఎన్ఎస్ఎస్ చైర్మన్ ప్రిన్సిపాల్ కెప్టెన్, ఎన్ఎస్ ఎస్ పిఓలు, స్వాతి, శ్రీవాణి, శ్రీనివాసులు, హిమసీల, కేశవర్ధన్, మద్దిలేటి ,యూనివర్సిటి ఎన్ఎస్ఎస్ పి ఓ లు పాల్గొన్నారు

గ్రామాలల్లో పరిశుధ్య కార్యక్రమాలు చేపట్టాలి

నవతెలంగాణ జడ్చర్ల

గ్రామాలలో పరిశుధ్య కార్యక్రమాలు చేపట్టాలని ఎంపీడీవో ఆఫీస్‌లో జూనియర్ అసిస్టెంట్ విష్ణువర్ధన్ రెడ్డికి బిబీసీ సేన మండల అధ్యక్షులు బొల్లేమోని నిరంజన్, మండల ప్రధాన కార్య దర్శి, గొడుగు నర్సిములు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో బీసీ సేననాయకులు రామా స్వామి, రాము, భీమ్ రాజ్, శ్రీను, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.



ఉపాధ్యాయులకుఘన సన్మానం

నవతెలంగాణ- హన్వాడ

మండల పరిధిలోని ముని మోక్షం ప్రాథమిక పాఠశాలలో పని చేసిన ఉపాధ్యాయులు ఎల్ ఎఫ్ ఎల్ హెచ్ ఎం కి స్తే నాయక్ రమా దేవి స్వప్న కి ఉపాధ్యాయులు విద్యార్థులు గ్రామస్తులు ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ బాలరాజ్ ,ఎంఈఓ రాజునాయక్ మాజీ సర్పంచ్ రాములు మాజీ ఎంపీటీసీ కృష్ణయ్య అమ్మ ఆదర్శ కమిటీ చైర్మన్ ఎల్లమ్మ ఉపా ధ్యాయులు రుక్మిణి సంపత్ కుమార్ జ్యోతి పుష్ప తదితరులు పాల్గొన్నారు

అంత్యక్రియలకు ఆర్థిక సాయం అందజేత

రాజాపూర్ :మండలంలో కొత్రతండా గ్రామపంచాయతీకి చెందిన కొత్ర రాములు(48), తిర్మలాపూర్ గ్రామానికి చెందిన కాకర్లల బీమమ్మ(47), రంగారెడ్డి గూడ గ్రామనికి చెందిన ఢిల్లీ నర్సమ్మ(45)అనారోగ్యంతో మరణించారు. మృతికి బీఆర్ఎస్ పార్టీ యువనేత చించోడ్ అభిమన్యు రెడ్డి సంతాపం తెలిపారు.అనంతరం అంత్యక్రియల కోసం వారి కుటుంబ సభ్యు లకు ఆర్థిక సహాయన్ని యువసేన సభ్యుల ద్వారా 5 వేలు అందించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ హన్య నాయక్, రాఘవపూర్ మాజీ సర్పంచ్ శ్రీనివాస్, కొత్ర హాథిరామ్ నాయక్, చిరంజీవి, పుల్యా శంకర్, పాండు నాయక్, రెడ్యా నాయక్,రవి, డోప్ప శ్రీను, శ్రీను, లచ్చిరాం, లింగ్యా నాయక్, దాస్రు నాయక్ యువసేన మండల అధ్యక్షులు రామకృష్ణ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
2
వనపర్తి
శనివారం | జులై 13, 2024 | www.navatelangana.com

మంత్రుల పర్యటన సందర్భంగా అరెస్టు చేయడం సరికాదు

నవతెలంగాణ - వనపర్తి రూరల్



రైతు భరోసా అభిప్రాయ సేకరణ కార్యక్రమానికి గాను వనపర్తికి వస్తున్నటువంటి మంత్రుల పర్యటన నిమిత్తం ముందస్తుగా పోలీసులు సీఐ రమ్మంటున్నాడని చెప్పి పోలీస్ స్టేషన్‌లో నిర్బంధించడం సమంజసం కాదని విహెచ్‌పి. ఎస్ జిల్లా అధ్యక్షులు ప్రభాకర్ అన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ కాంగ్రెస్ ప్రభుత్వానికి మంద కృష్ణ అంటే,విహెచ్పిఎస్అంటే వణుకు పుడుతున్నాయని ఇప్పటికైనా చిత్తశుద్ధి ఉంటే డిసెంబర్ నాటి నడి పెంచుతామని హామీ ఇచ్చినటువంటి ఆసరా పింఛన్లను ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు . రానున్న రోజులలో మంత్రులనే కాదు ఎమ్మెల్యేలను కూడా గ్రామాలలోకి వస్తే అడ్డుకుంటామని ఆయన హెచ్చరించారు. ఈ అరెస్టును రాష్ట్ర కమిటీ ఖండిస్తుందని రాష్ట్ర అధ్యక్షుడు కాళ్ల జంగయ్య అన్నారు. ఇచ్చిన హామీలను నెరవేర్చి హుందాగా తిరగాలని భయపడి ఇలాంటి ముందస్తు నిర్బంధాలను మానుకోవాలని వారన్నారు.

విద్యార్థులను అభినందనలు

నవ తెలంగాణ - ఆత్మకూరు



వనపర్తి జిల్లాలో రైతులతో సమావేశం అనంతరం నియోజకవర్గానికి తిరుగు ప్రయాణంలో బాలకిస్టాపూర్ గ్రామంలో ఉన్నటువంటి కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయాన్ని మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి తనిఖీ చేశారు.అందులో భాగంగా విద్యార్థులతో కొంత సమయం పాఠశాలలో గడిపారు. విద్యార్థులు తమకు తామే ఉపాధ్యాయులవలె పాఠాలు చెప్పుకోవడాన్ని చూసి, విని, వారినీ అభినందించారు. అనంతరం పాఠశాలలో ఉన్న మురికిగుంత వాసనను వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు.పాఠశాలలో ఉన్న సమస్యలను గురించి అడిగి తెలుసుకున్నారు.పాఠశాలలో ఇంకా ఎలాంటి సమస్యలు ఎదురైనా వెంటనే తన దృష్టికి తీసుకురావాలని అన్నారు.కార్యక్రమంలో ప్రత్యేక అధికారి శివలీల, విద్యార్థులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తులసిరాజు, రహమతుల్లా, మహిమూద్ తదితరులు పాల్గొన్నారు.

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుదాం



నవతెలంగాణ - పెబ్బేరు

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని మున్సిపల్ చైర్ పర్సన్ ఎద్దుల కరుణ శ్రీ సాయి అన్నారు.శుక్రవారం పురపాలక సంఘంలో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు 7వ వార్డులో డ్రైడే ఫ్రైడే కార్యక్రమాన్ని నిర్వహించారు..కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ కరుణ శ్రీ సాయినాథ్ మాట్లాడుతూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకొని రోగాల బారిన పడకుండా ఉండాలని ప్రజలకు సూచించారు. కార్యక్రమం లో 7 వ వార్డు కౌన్సిలర్ ఎల్ల స్వామి, మున్సిపల్ కమిషనర్ అదిశేషు, మేనేజర్ గణేష్బాబు, జూనియర్ అసిస్టెంట్ రాజశేకర్ రెడ్డి, వార్డు ఆఫీసర్ లు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

స్కానింగ్ సెంటర్లను తనిఖీ



నవతెలంగాణ - వనపర్తి రూరల్

శుక్రవారం నాడు వనపర్తి జిల్లా కేంద్రంలోని శ్రీనివాస స్కానింగ్ సెంటర్, సుధా నర్సింగ్ హెూమ్, మౌనిక స్కానింగ్ సెంటర్, సృష్టి నర్సింగ్ హెూమ్ ఆస్పత్రులలో రాష్ట్ర స్థాయి అధికారుల బృందం తనిఖీలు నిర్వహించారు. తనిఖీ లు నిర్వహించిన వారు మహాత్మా గాంధీ మేటర్నిటీ హాస్పిటల్ల నోడల్ పర్సన్ ఆఫ్ పిసిపిఎన్ డి టి ప్రొఫెసర్ మాధవి లత, జిల్లా ఎగ్జిక్యూటివ్ వైద్యాధికారి డాక్టర్ భాస్కర్ నాయక్ లు శ్రీనివాస స్కానింగ్ సెంటర్ నందు తనిఖీలు నిర్వహించి క్వాలిఫైడ్ కలిగిన స్టంటులను వినియోగించాలని సూచించారు. సృష్టి హాస్పిటల్ స్కానింగ్ చేసే ప్రదేశంలో దేవుని ఫోటోలను తీసివేయాలని ఆదేశించారు.ఆస్పత్రి కి సంబంధించిన అన్ని రికార్డులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అల్లే శ్రీనివాసులు, ప్రోగ్రాం అధికారి మంజుల, మాస్ మీడియాఅధికారి చంద్రయ్య, జిల్లా డేటా మేనేజర్ వెంకట కృష్ణారెడ్డి, తదితరులు పాల్గొన్నారు

మొక్కలు నాటుదాం



నవతెలంగాణ - పెబ్బేరు

మొక్కలు నాటుదాం వాటిని సంరక్షిద్దాం అని మున్సిపల్ చైర్ పర్సన్ ఎద్దుల కరుణ శ్రీ సాయి అన్నారు. శుక్రవారం తెలంగాణ ప్రభుత్వ ఆదేశాల మేరకు పెబ్బేరు పురపాలక సంఘం లో వన మహెూత్సవం మొక్కలు నాటే కార్యక్రమాన్ని 7 వ వార్డు లోని అయోధ్య నగర్ లో ప్రారంబించడం జరిగింది అన్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ కరుణ శ్రీ సాయినాథ్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ కూడా మొక్కలు నాటాలని, మొక్కలను సంరక్షించాలని ప్రజలను కోరారు. 2023 లో పెబ్బేరు కు హరితహారం లో అవార్డు తీసుకున్నామన్నారు. అనంతరం కమిషనర్ అదిశేషు మాట్లాడుతు ప్రతి ఒక్కరూ కూడా మొక్కలు పెంచడం భాద్యత గా తీసుకొని పుట్టిన రోజుకి గాని, పెళ్లి రోజున గాని మొక్కలను నాటలని సూచించారు. కార్యక్రమం లో 7 వ వార్డు కౌన్సిలర్ ఎల్ల స్వామి, 10 వ వార్డు కౌన్సిలర్ పద్మ వేణు, మేనేజర్ గణేష్ బాబు, జూనియర్ అసిస్టెంట్ రాజశేకర్ రెడ్డి, రాధ, వర్డ్ ఆఫీసర్ లు, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ యోగేష్,మున్సిపల్, మెప్మా సిబ్బంది పాల్గొన్నారు.

జ్యోతి పథకానికి సరిచేసుకునే అవకాశం



నవతెలంగాణ- ఆత్మకూరు

పట్టణంలోని వివిధ వార్డుల్లో నీ ప్రజలు ప్రజాపాలనలో గృహజ్యోతి పథకం ద్వారా 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ సరఫరా గృహ జ్యోతి పథకానికి దరఖాస్తు చేసుకున్నవారు, విద్యుత్ కనెక్షన్ మీటర్ల నెంబర్లు తప్పుగా ఉన్న, ఇండ్లు మార్పిడి చేసిన వారు, విద్యుత్ కనెక్షన్ నెంబ ర్లు సరిచేసుకునే అవకాశం ప్రభుత్వ కల్పించిందన్నారు. కావున ఇట్టి అవకాశాన్ని పట్టణ ప్రజలు వినియోగించుకోవాలని మున్సిపల్ లో ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు చేసినట్లు మున్సిపల్ కమిషనర్ గాయత్రి రవికుమార్, కమిషనర్ నాగరాజు ,కంప్యూటర్ ఆపరేటర్ సోహెల్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

కార్యకర్తకు ఎమ్మెల్యే పరామర్శ

వతెలంగాణ - ఆత్మకూర్



ఆత్మకూరు మండల పరిధిలోని మోట్లపల్లి గ్రామంలో గురువారం సాయంత్రం మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి గ్రామ కాంగ్రెస్ పార్టీ కార్యకర్త అశోక్ కుమారుడు గత కొన్ని రోజుల క్రితం రోడ్డు ప్రమాదంలో కాలు విరిగి పోయ్యింది.ఈ సందర్భంగా గ్రామంలో ఇంటి దగర ఉన్న బాధితుని మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి పరా మర్శించి, మనోధైర్యాన్ని నింపారు. కార్యకర్తకు అండగా ఉంటామని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో ఆత్మకూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పరమేష్, మాజీ అధ్యక్షులు రహమతుల్లా, మోట్లపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

మల్టీపర్పస్ వర్కర్ విధానాన్ని రద్దు చేయాలి : సీఐటీయూ





నవతెలంగాణ - వనపర్తి రూరల్

పెండింగ్ లో ఉన్న గ్రామపంచాయతీ కార్మికుల వేతనాలు వెంటనే ఇవ్వాలని మల్టీపర్పస్ వర్కర్స్ విధానాన్ని రద్దు చేయాలని సిఐటియు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మండల రాజు పుట్ట ఆంజనేయులు అన్నారు.శుక్రవారం వనపర్తి జిల్లా కేంద్రంలో తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్, వర్కర్స్ యూనియన్ సీఐటీయూ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కార్యాలయంలో రైతు భరోసా పథకం ప రైతుల అభిప్రాయ సేకరణ కార్యక్రమానికి వచ్చినటువంటి రాష్ట్ర మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి జూపల్లి కృష్ణారావు కు పెండింగ్ వేతనాల పై వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చాలీచాలని వేతనాలతో గ్రామీణ ప్రాంతాలలో పనిచేస్తున్న టువంటి వీరు ప్రజల ఆరోగ్యాలు కాపాడుతూ తమ జీవితాలను కొవ్వతిలా కరిగించు కుంటున్నారని గ్రామ పంచాయతీ కార్మికులపై నూతనంగా ఏర్పడిన ప్రభుత్వం సవతి తల్లి ప్రేమ చెబుతుందని వారన్నారు. విద్య సంవత్సరం ప్రారంభమైందని గ్రామపంచాయతీ కార్మికులు వారి పిల్లలకు విద్యకు సంబంధించిన సామాగ్రి ఇప్పించడం కోసం వారితో డబ్బులు లేవని ఈ ప్రభుత్వం వారి పిల్లల చదువులను దూరం చేసే విధంగా విధానాలను అవలంబిస్తుందని వారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక నిధులు విడుదల చేసి గ్రామపంచాయతీ సిబ్బందికి వేతనాలు ఇవ్వాలని లేనిడిలా రానున్న వర్షాకాలం సీజన్లో గ్రామపంచాయతీ సిబ్బంది మరో మారు ఆందోళన బాట పట్టక తప్పదని వారు హెచ్చరించారు. గ్రామపంచాయతీ కార్మికులకు అర్హులైన వారికి పింఛన్ సౌకర్యం కల్పించాలని సబ్బులు నూనెలు, యూనిఫామ్ బూట్లు బ్లౌజులు ఇవ్వాలని మల్టీపర్పస్ విధానాన్ని రద్దుచేసి పీఎఫ్ ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని ఉద్యోగ భద్రత కల్పించాలని గ్రామపంచాయతీ కార్మికులపై అధికారుల వేధింపులు ఆపాలని వారు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఆర్యన్ రమేష్, సూర్యవంశం రాము, జిల్లా నాయకులు రాములు, తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్, వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు హను మంతు నాయక్, జిల్లా కోశాధికారి పుష్ప, జిల్లా ఉపాధ్యక్షులు అత్తర్ పాషా,ఎల్లయ్య ,హనీఫ్,జిల్లా నాయకులు దాసు, శ్రీనివాసులు, రామచంద్రి ,వెంకటేష్, సురేష్,లక్ష్మయ్య, బాలస్వామి, రంగస్వామి, రాజు,కృష్ణమ్మ,మహేశ్వరి, రాములమ్మ, దేవమ్మ వివిధ గ్రామాల గ్రామపంచాయతీ కార్మికులు పాల్గొన్నారు.

అంగన్వాడీ ఉద్యోగుల సమస్యల పరిష్కరించాలని మంత్రులకు వినతి

వనపర్తి జిల్లా కేంద్రంలో కలెక్టర్ కార్యాలయంలో రైతు భరోసా పథకం పై రైతుల అభిప్రాయ సేకరణ కార్యక్రమానికి వచ్చినటువంటి రాష్ట్ర మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి జూపల్లి కృష్ణారావు ప్రవళిక సంఘం ఉపాధ్యక్షులు చిన్నారెడ్డి కి అంగన్వాడి యూనియన్ ఆధ్వర్యంలో ఈ సమస్యను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లాలని వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ హెల్పర్స్ యూనియన్ సీఐటీయూ అనుబంధ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు నారాయణమ్మ శారదలు మాట్లాడుతూ అంగన్వాడి టీచర్లకు రిటర్మెంట్ బెనిఫిట్ రెండు లక్షల ఇవ్వాలని హెల్పర్లకు లక్ష రూపాయలు ఇవ్వాలని గత ప్రభుత్వానికి డిమాండ్ చేస్తే దానికి వ్యతిరేకంగా కేసీఆర్ జీవో 10 తెచ్చి అంగన్వాడీ టీచర్లకు లక్ష రూపాయలు హెల్పర్లకు 50 వేలు ఇస్తామని అన్నారు. దానికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున రాష్ట్రవ్యాప్తంగా 24 రోజులు నిరవధిక సమ్మె చేయగా కేసీఆర్ ప్రభుత్వ జీవో నెంబర్ 10 రద్దు చేస్తామని, టీచర్లకు రెండు లక్షలు రిటైర్మెంట్ బెనిఫిట్ ఇస్తామని హెల్పేర్లకు లక్ష రూపాయలు రిటైర్మెంట్ బెనిఫిట్ ఇస్తామని, వాలంటరీ రిటైర్మెంట్ స్కీమును ఏర్పాటు చేస్తామని చివరి జీవితంలో సగం పెన్షన్ ఇస్తామని ఆయన హామీ ఇచ్చారని ఇచ్చారని తెలిపారు. ఇప్పటికైనా ప్రభుత్వం ఆలోచించి జీవో నెంబర్ 10ని రద్దుచేసి అంగన్వాడీ టీచర్లకు రిటైర్మెంట్ బెనిఫిట్స్ రెండు లక్షలు ఇవ్వాలన్నారు. హెల్పర్లకు లక్ష రూపాయలు ఇవ్వాలని వారి కుటుంబంలో వారి వారసులకు ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని వాలంటరీ రిటైర్మెంట్ స్కీమును తేవాలని చివరి జీవితంలో సగం పెన్షన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో వెంకటేశ్వరమ్మ ,జ్యోతి కవిత ,తదితరులు పాల్గొన్నారు

ఆశవర్కర్లకు పరీక్ష నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలి

వనపర్తి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో రైతు భరోసా పథకం పై రైతుల అభిప్రాయ సేకరణ కార్యక్రమానికి వచ్చినటువంటి రాష్ట్ర మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, జూపల్లి కృష్ణారావు కు ఆశ వర్కర్స్ సమస్యలపై ఆశ వర్కర్స్ యూనియన్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి సునీత మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఆశా వర్కర్లు గిరిజన ప్రాంతంలో గత 33 సంవత్సరాలుగా పనిచేస్తున్నారని తెలిపారు. మైదాన ప్రాంతంలో గత 19 సంవత్సరాల నుంచి పని చేస్తున్నారని ప్రారంభ నుండి ఇప్పటివరకు ప్రభుత్వం నిర్వహించిన అనేక ట్రైనింగులను పొందామని అదేవిధంగా రిజిస్టర్లు రాయడం సర్వేలు చేయడం ఆన్ లైన్ చేయడం బీపీ ,షుగర్, థైరాయిడ్ తదితర అన్ని రకాల జబ్బులను గుర్తిస్తున్నామన్నారు. ప్రభుత్వం సరఫరా చేస్తున్నటు వంటి మందులను ప్రజలకు అందజేస్తున్నామని ప్రజలకు ఎప్పటికప్పుడు జాగ్రత్తలపై ఆరోగ్య సేవలు అందిస్తున్నా మని తెలిపారు. గతంలో కరోనా సమయంలో కరోనాను నియంత్రించడంలో ఆశా వర్కర్లు చాలా కీలక పాత్ర పోషించామన్నారు. దీనిపై డబ్ల్యూహెచ్ఓ ఆశ వర్కర్లకు హెల్త్ గ్లోబల్ లీడర్స్ అని అవార్డును ప్రకటించడం జరిగిందని వారన్నారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన అటువంటి ఇన్ని పనులను నిర్వహిస్తూ ఇంత సీనియార్టీ ఉన్న ఆశ వర్కర్లకు మళ్ళీ కొత్తగా పరీక్షలు నిర్వహించి జ్ఞాపక శక్తిని మళ్లీ నిరూపించుకోవాలని చెప్పడం సమంజసం కాదని ఆమె అన్నారు. గతంలో టిఆర్ఎస్ ప్రభుత్వం కూడా ఇదే నిర్ణయం ముందుకు తెచ్చి అమలు చేయాలని చూసిందన్నారు. ఈ నిర్ణయానికి వ్యతిరేకంగా రాష్ట్ర వ్యాప్తంగా ఆశలు పెద్ద ఎత్తున పోరాటాలు చేశారని దీనితో ప్రభుత్వం తగ్గి 2023 జూన్ 5న మాజీ హెల్త్ మినిస్టర్ హరీష్ రావు ఆశల ఎగ్జామ్స్ రద్దు చేస్తున్నామని ప్రకటించారని ఆమె తెలిపారు. కార్యక్రమంలో ఆశ యూనియన్ నాయకులు భాగ్య, జ్యోతి, చిన్నమ్మ ,శ్యామల, తదితరులు పాల్గొన్నారు

ఎస్సీ,ఎస్టీ హాస్టళ్లను ఏఐఎస్ఎఫ్ నాయకులు సందర్శన



నవతెలంగాణ - వనపర్తి రూరల్

వనపర్తి జిల్లా కేంద్రంలోని జంగిడి పురం ఏరియాలో గల ఎస్సీ ఎస్టీ కళాశాల పాఠశాలల హాస్టలను ఏఐఎస్ఎఫ్ నాయకులు సందర్శించారు. ఈ సందర్భంగా నాయకులు జిల్లా ఇంచార్జి రమేష్ జిల్లా నేత గోపాలకృష్ణ మాట్లాడుతూ ఎస్సి, ఎస్టీ హాస్టల్లో విద్యార్థులకు నాణ్యతలేని నాసిరకం భోజనం అందిస్తున్నారని బియ్యం, పప్పుకారం తదితర నిత్యవసర సరుకులు నాసిరకంగా ఉన్నాయన్నారు. పోషక విలువలు గల ఆహారం విద్యార్థులకు అందడం లేదని పోషక విలువలు లేని భోజనంతో విద్యార్థులేలా ఆరోగ్యంగా ఉంటారని వారు ప్రశ్నించారు. ఆరోగ్యవంతంగా లేని పిల్లలు ఎలా చదువుకుంటారు. చదువుల్లో ఎలా రాణిస్తారు అని ప్రశ్నించారు.హాస్టల్లో విద్యార్థులకు భోజనం వసతులు కల్పించకుంటే ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో విద్యార్థులు సమీకరించి ఆందోళన చేస్తామని వారు హెచ్చరించారు. కలెక్టర్ విద్యార్థుల భోజన వసతులపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ డివిజన్ కార్యదర్శి వంశీ, నాయకులు గణేష్ ,అరవింద్ ,నాని, యశ్వంత్ ,శివ ,చరణ్, బన్నీ ,భాను ప్రకాష్ ,తదితరులు పాల్గొన్నారు

ముస్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి : సీఐటీయు

నవతెలంగాణ - వనపర్తి రూరల్



ముస్సిపల్ కార్మికులకు రెండవ పిఆర్సి లో కనీస వేతనం 26,000గా ఇవ్వాలని మంత్రులకు తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ సీఐటీయూ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. శుక్రవారం రైతు భరోసాపై ప్రజా బి సేకరణకు వచ్చినటువంటి మంత్రులకు తెలంగాణ మున్సి పల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మున్సిపల్ కార్మికులకు రెండవ పిఆర్సి లో కనీస వేతనం 26,000గా ఇవ్వాలన్నారు. థర్డ్ పార్టీ కాంటాక్ట్ ఉద్దేశించి తెచ్చిన జీవో నెంబర్ 10 37 ను రద్దు చేయాలని మున్సిపల్ కార్మికుల తదితర సమ స్యలను పరిష్కరించాలని వారు కోరారు .గ్రామపంచాయతీ కార్మికు లకు బకాయి పడ్డ ఐదు నెలల వేతనాలు చెల్లించాలన్నారు. అంగన్వాడీలకు రిటైర్మెంట్ బెనిఫిట్ రెండు లక్షలు తెలిపారులకు లక్ష రూపాయలు ఇవ్వాలని ఆశలకు నష్టం కలిగించే పరీక్ష విధానాన్ని రద్దు చేయాలని వారు కోరారు. మున్సిపల్ కార్మికులకు ఇతర అన్ని రంగాల కార్మికులకు కనీస వేతనం 26,000గా ఇవ్వాలని కాంటాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని వారు కోరారు. మున్సిపల్ కార్మికులకు ఉద్దేశించి తెచ్చిన జీవో నెంబర్ 60 ,63 కేటగిరీల జీతాలను వెంటనే చెల్లించాలని, పక్కన ఉన్న ఆంధ్రప్రదేశ్లో ఇస్తున్నట్లుగా కనీస వేతనం 21,000, 23000 ఇవ్వాలని వారి కోరారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి పుట్ట ఆంజనేయులు,జిల్లా నాయ కులు ఈ గోవింద్,కుర్మయ్య, నరేష్ గౌడ్,తదితరులు పాల్గొన్నారు

రైతు బంధు అమలుపై వినతి

- పెట్టుడెందుకూ-అడ్డుకునుడెందుకూ..
- రైతుల పేరిట కాంగ్రెస్ సమావేశం
- సమస్యలను పరిష్కరించండి
- తుమ్మలను కలిసిన మాజీ జేడ్పీటీసీ

నవతెలంగాణ - మదనాపురం



రైతుల పేరిట సమావేశాలు చేపట్టిన కాంగ్రెస్ అడ్డుకునుడు ఎందుకని మదనాపురం మండల తాజా మాజీ జెడ్పీటిసి కృష్ణయ్య యాదవ్ విమర్శలు గుప్పించారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ అవేదనను వ్యక్తం చేశారు.పేరుకే రైతులందరూ తమ అభిప్రాయాలు తెలపాలని చెప్పినట్లు ఉందని.. అలాంటప్పుడు సమావేశాలు నిర్వహించి మర్యా దలు తప్పడమే కాంగ్రెస్ నైజంగా ఉన్నట్లు ఉందన్నారు. రైతుల పేరు చెప్పి గ్రామానికి ఒకరు ఇద్దరినీ కాంగ్రెస్ పార్టీ వాళ్ళని వనపర్తికి పిలిపించుకొని పోలీసుల బందోబస్తు మధ్యలో సమావేశాలు చేపట్టడం ప్రజాస్వామ్యానికి మంచిది కాదని ఎద్దేవా చేశారు. జిల్లాకు వచ్చిన మంత్రులను మర్యాద పూర్వకంగా కలిసి పలు సమస్యలపై వినతి పత్రం అందించాలని భావిస్తే...జిల్లాలోని కొందరు కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు తమ సమావేశంలో నిజాయితీగా వచ్చిన రైతులు ఎక్కడా ఆరోపణలు చేస్తారో అని పోలీసుల సపోర్టును తీసుకొని సామాన్య రైతులను, కలవడానికి వచ్చిన నాయకులను చెల్లా చెదురు చేయడం కాంగ్రెస్ పార్టీ వైఫల్యానికి నిదర్శనమని ఆరోపించారు. ఎట్టకేలకు మంత్రి తుమ్మల నాగేశ్వరరావుని కలిసి జిల్లాలోని సమస్యలపై,రైతు బరోసా అమలు,రైతు బందు అమలుపై వినతి పత్రం అందించి పరిష్కరించాలని కోరినట్లు వెల్లడించామన్నారు.పెండింగులో ఉన్న బకాయిలను చెల్లించేలా ప్రభుత్వం చొరవ చూపాలని తెలిపినట్లు సూచించినట్లు ఆయన తెలిపారు.

కృష్ణ సాగర్‌కు అభినంధనలు

నవతెలంగాణ - వనపర్తి రూరల్



పర్యావరణ పరిరక్షణ కొరకై సాగర్ స్నేక్స్ సొసైటీ వ్యవస్థాపకులు కృష్ణాసాగర్ అలంపూర్ నుంచి హైదరాబాద్ వరకు పాదయాత్ర చేస్తూ న్నారు. అసందర్భంలో రోడ్డుకు ఇరువైపులా మొక్కలు నాటు కుంటూ 256 కిలోమీటర్లు నడుచు కుంటూ అందరికీ అవగాహన కల్పిస్తున్నారు. విజయవంతంగా వనపర్తికి చేరు కున్న సందర్భంగా ప్రజా వైద్యశాల డాక్టర్ మురళీధర్ శుక్రవారం యాపిల్ హాస్పిటల్ లో కృష్ణ సాగర్‌కు సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ కొరకై మీరు చేస్తున్న కృషి చాలా గొప్పదని రాబోయే తరం వారికి మీరు చేపట్టిన కార్యక్రమం స్ఫూర్తిదాయకంగా ఉండాలని కోరుకుంటున్నానని ఆయన అన్నారు. ముఖ్యఅతిథిగా అడిషనల్ ఎస్పీ రామదాసు తేజ వాత్ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో కోనూరు యాదగిరి, మారం సతీష్, మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, ప్రభుత్వ ఉపాధ్యాయులు పట్టణ ,ప్రము ఖులు, తదితరులు హాజరయ్యారు

జానపదకళాకారులకు గుర్తింపు కార్డుల అందజేత

పెద్దకొత్తపల్లి : మండల కేంద్రంలోని చెన్నకేశవ ఆలయంలో శుక్రవారం జానపద కళాకారుల మండల అధ్యక్షులు బెల్లే ఎల్లయ్య ఆధ్వర్యంలో మండల కేంద్రానికి చెందిన జానపద కళాకారులకు ప్రభుత్వ చే గుర్తింపు పొందిన గుర్తింపు కార్డులను సింగిల్ బిండోవర్ డైరెక్టర్ దండు చంద్రయ్య మాజీ ఎంపీటీసీ శశికళ శివశంకర్ రాష్ట్ర జానపద కళాకారుల కొల్లాపూర్ తాలూకా సాంస్కృతిక సమితి సారధి రమాదేవిలు అందజేశారు. ఈ సకారంగా వారు మాట్లాడు తూ నేటి ఆధునిక యుగంలో పాత కలం నాటి చెక్కభజన, డప్పు, బతకమ్మ, కోలాటం తదితర కళాకారులను రాష్ట్ర ప్రభు త్వం గుర్తించి వారికి గుర్తింపు కార్డులను ఇవ్వడం అభిన ందనీయమని వారు అన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపీ టీసీ శశికళ శివశంకర్, వార్డు మెంబర్ గడ్డికపుల ఎల్లయ్య,యువ నాయకులు మల్లేష్, చెన్నకేశవ, భజన బృందం, పలకల(చెక్క) అధ్యక్షులు తగిలి అలివేలమ్మ, ఉపా ధ్యక్షులు బ్యాగరి అలివేలమ్మ కమిటీ సభ్యులు మారేడు కౌసల్యడి.శాంతమ్మటి.ఇంద్రమ్మ టీ. కృష్ణమ్మ, బి.దస్తగిరి,ఎం. పద్మ జె. చెన్నమ్మ, బి.వెంకటమ్మ, జె.లక్ష్మి,జె. గాలమ్మ,జె.లక్ష్మి జె. చంద్రకళ. సుభద్రసి.శివలీల తదితరులు పాల్గొన్నారు.

పోస్టల్ మేకింగ్‌లో వెన్నచర్ల విద్యార్థినికి ప్రశంసా పత్రం అందజేత

పెద్దకొత్తపల్లి : నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో నిర్వహించిన పోస్టే మేకింగ్ లో వెన్నచర్ల గ్రామానికి చెందిన ఉన్నత పాఠశాల విద్యార్థిని జంగం శ్రావణి తండ్రి పరశురాములు కి పోస్టల్ మేకింగ్ పోటీలో మొదటి స్థానం సాధించి ప్రశంసా పత్రాన్ని జంగం శ్రావణి గెలు పొందినట్లు పాఠశాల మాజీ ప్రధానోపాధ్యాయులు, జిల్లా సైన్స్ అధికారి రాజశేఖర్ ఒక ప్రకటనలు తెలిపారు. ఈ పథకం ప్రశంస పత్రాన్ని జిల్లా సైన్స్ అధికారి రాజశేఖర్ జిల్లా అకాడమిక్ మాన రేటింగ్ అధికారి షరుద్దీన్ చేతులమీదుగా వెన్న చర్ల ఉన్నత పాఠశాల విద్యార్థిని శ్రావణి అందుకున్నారు. జిల్లా కేంద్రంలో నిర్వహించే సైన్స్ ఫెయిర్, తదితర ప్రోగ్రాములకు ప్రతిసారి వెళ్లి మొదటి బహుమతులను, ప్రశంసా పతలను గ్రామానికి చెందిన ఉన్నత పాఠశాల విద్యార్థులు గెలుపొంది గ్రామానికి పేరు తెచ్చినందుకు గ్రామస్తులు పాఠశాల విద్యార్థులకు అలాగే చదువు చెప్పే గురువులకు కృతజ్ఞతలు తెలిపారు.

దళితుల దాహం తీర్చిన కాంగ్రెస్ నేత..

ఊరుకొండ : ఊరుకొండ పేట లోని దళితవాడలో గత కొన్ని సంవత్సరాలుగా నీటి సమస్య ఏర్పడి తీవ్ర ఇబ్బందులకు గురవుతున్న దళితులకు కాంగ్రెస్ సీనియర్ నేత వహీదొద్దీన్(అషు) స్థానిక ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి సహకారంతో బోర్ డ్రిల్లింగ్ చేసి మోటర్ బిగించడంతో దళితుల దాహం తీరిందని కాలనీవాసులు హర్షం వ్యక్తం చేశారు. శుక్రవారం ఊరుకొండ మండలం ఊరకొండ పేట గ్రామంలోని ఎస్సీ కాలనీ లో నీటి సమస్య ఉండడంతో కాలనీ వాసులు.. కాంగ్రెస్ సీనియర్ నాయకులు వాహిదొద్దిన్(అషు) నీటి సమస్య ఉంది అని కోరగా.. నెల రోజుల్లో బోర్ వేయిస్తానని చెప్పడం జరిగింది.ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి చొరువతో నెల రోజుల్లో బోర్ వేయిం చడంతో.. నీళ్లు పుష్కలంగా పడడం జరిగింది. దీం తో ఎస్సీ కాలని వాసులు తాగునీటి సమస్య పరిష్కా రంలో తమ వంతు సహాయ సహకారాలు అందించిన ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డికి, మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ నిఖిల్ రెడ్డి గారికి వాహిదొద్దిన్ గారికి మనోహర్ రెడ్డి గారికి సమీ గారికి కాలనీ వాసులు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు సైబాస్, అంజయ్య శ్రీను, కైసర్, మసూమ్ బాబా, హారిఫ్, కాలని వాసులు మొండేళ్ల కృష్ణ. మొండేళ్ళ రాజేష్. అశోక్ .ఎడ్ల మల్లేష్. మొండేళ్ళ అంజి బాబు. పోలే అంజి. కొండేటి అంజి.జంగిటి శ్రీశైలము ,భాస్కర్. ప్రశాంత్. నాగరాజు పాల్గొన్నారు.

ఆపదలో ఆపద్బాంధవుడు అనిల్ రెడ్డి..

- కాంగ్రెస్ మండల నాయకులు.

ఊరుకొండ :ఆపదలో ఉన్న ఎంతోమంది బడుగు బలహీన వర్గాల పేద ప్రజలకు జకినాలపల్లి మాజీ సర్పంచ్ తలసాని అనిల్ రెడ్డి తన వంతు సహాయ సహకారాలు అందించి ఆపద్బాంధవుడుగా నిలుస్తున్నాడని కాంగ్రెస్ మండల నాయకులు అన్నారు. శుక్రవారం ఊర్కొండ మండలంలోని ముచ్చర్లపల్లి గ్రామానికి చెందిన గుండాల మల్లమ్మ(55) అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందారు. స్థానిక కాంగ్రెస్ నాయకుల ద్వారా విషయం తెలుసుకున్న జకినాలపల్లి మాజీ సర్పంచ్ తలసాని అనిల్ రెడ్డి మృతురాలి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేస్తూ.. తన వంతు సాయంగా బాధిత కుటుంబ సభ్యులకు 5వేల ఆర్థిక సాయం అందజేశారు.కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కుడుముల శ్రీకాంత్ రెడ్డి, జడ్చర్ల నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ సెక్రటరీ దార బంగారయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు కుడుముల శ్రీనివాస్ రెడ్డి, దార రమేష్, నీరటి ఆంజనేయులు, గుండాల చెన్నయ్య, దార రాజు, ప్రవీణ్ వెంకటయ్య, బంగారు, ప్రశాంత్, ప్రభాకర్ మల్లేష్ మహేష్, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
3
నాగర్‌కర్నూల్
శనివారం | జులై 13, 2024 | www.navatelangana.com



అంగన్వాడీల సమస్యలు పరిష్కరించకపోతే.. ఉద్యమాన్ని ఉధృతం చేస్తాం

- సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్.శ్రీనివాసులు
- 6వ రోజుకు చేరిన రిలే దీక్షలు
- జీవో నెంబర్ 10 వెంటనే రద్దు చేయాలి

నవ తెలంగాణ- కందనూలు

అంగన్వాడీల సమస్యలు పరిష్కరించకపోతే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్.శ్రీనివాసులు డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సమస్యలు పరిష్కరించాలని జిల్లా కేంద్రంలో చేస్తున్న నిరవధిక రిలే నిరాహార దీక్షలు శుక్రవారం నాటికి 6వ రోజుకు చేరుకున్నాయి. జీవో నెంబర్ 10 రద్దు చేయాలని పెన్షన్ రూ.5వేలు చెల్లించాలని రిటైర్మెంట్ బెనిఫిట్స్ టీచర్లకు రూ.2 లక్షలు, ఆయాలకు లక్ష రూపాయలు చెల్లించాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వం అంగన్వాడీ టీచర్లను, ఆయాలను మోసం చేస్తుందన్నారు. ప్రజా పాలన పేరుతో ప్రజా ప్రభుత్వం ఏర్పడితే అంగన్వాడీ టీచర్లు, ఆయాలకు సమస్యలు పరిష్కారం అవుతాయని ఎదురుచూస్తున్న తరుణంలో కాంగ్రెస్ ప్రభుత్వం అంగన్వాడీల పట్ల నిర్దాక్షిణ్యంగా మోసం చేయడం దుర్మార్గమైన చర్య అన్నారు. ఇప్పటికైనా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీ సమస్యలు పరిష్కరించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు పార్వతమ్మ, సువర్చల, ఆండాలమ్మ, పద్మమ్మ, కృష్ణమ్మ, వెంకటమ్మ, బాలమ్మ పాల్గొన్నారు.

నోట్ బుక్స్ పంపిణీ



నవతెలంగాణ -వంగూరు

మండల పరిధిలోని డిండి చింతపల్లి ప్రాథమిక పాఠశాలలో పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విణీ రెడ్డి రూ.10వేల విలువైన నోట్‌బుక్స్, ఇతర వస్తువులు 65మంది విద్యార్థులకు పంపిణీ చేశారు. ప్రధానోపాధ్యాయులు చిన్నయ్య అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ముఖ్యఅతిథిగా మండల ఎంఈఓ శంకర్ నాయక్, గ్రామ పెద్దలు విష్ణువర్ధన్‌రెడ్డి, మామిడాల అశోక్ రెడ్డి, పెద్దలు రాంరెడ్డి, ఎమ్మెల్యే చెల్లెలు కుమారి అశ్విని రెడ్డి, టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర నాయకులు కె.లింగమయ్య, పాఠశాల ఉపాధ్యాయులు నాగభూషణం, రాజేశ్వర్ గౌడ్, శివ పాల్గొన్నారు. అనంతరం విష్ణువర్ధన్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకు బూట్లు డొనేట్ చేస్తానన్నారు. అదేవిధంగా రాంరెడ్డి టైబెల్టులు, మామిడాల అశ్వినిరెడ్డి మైక్ డొనేట్ చేస్తామన్నారు. దాతలందరికీ ఘనంగా సన్మానించారు.

ఆశ్రమ పాఠశాలల సమస్యలు పరిష్కరించాలి

- తెలంగాణ గిరిజన సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు ఎస్.అశోక్

నవతెలంగాణ-కొల్లాపూర్

మండల కేంద్రంలో ఉన్న ఆశ్రమ పాఠశాల, గురుకుల పాఠశాల సమస్యలు పరిష్కరించాలని శుక్రవారం హైదరాబాదులో తెలంగాణ గిరిజన సంఘం రాష్ట్ర కమిటీ ఎస్.అశోక్ గిరిజన సంక్షేమ కమిషనర్ సర్వేశ్వర్ రెడ్డికి వినతిపత్రం ఇచ్చారు. రాష్ట్రంలో గిరిజన ఆశ్రమ పాఠశాలలో కనీస వస్తువులు లేక విద్యార్థులు అనేక ఇబ్బందులు పడుతున్నారు. ఈ సందర్భంగా లింగాల మండలం రాయవరం ఆశ్రమ పాఠశాల నార్లాపూర్ పెద్దూటి ఆశ్రమ పాఠశాల మొల్ల చింతపల్లి ఆశ్రమ పాఠశాల సమస్యల దృష్టికి తీసుకెళ్లారు. హాస్టల్లో టాయిలెట్స్, బాత్రూమ్స్ విద్యార్థులు పడుకునే రూములలో ఫ్యాన్స్ సౌకర్యం లేక దోమలతో విష జ్వరాలు వచ్చే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని మహిళ విద్యార్థిని ఆశ్రమ హాస్టల్లో మహిళలకే విద్యాబోధన చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సబ్జెక్టు చెప్పే టీచర్లు లేక కనీస అవసరాలు లేకుండా ఉంటున్నాయని ఏటీడబ్ల్యూ ఐటీడీఏ పీఓ హాస్టళ్లకు పర్యవేక్షణ లేక కనీసం మెనూ లేకుండా పోతుందని బ్రహ్మాండంగా ప్రభుత్వం మెనూ ఉన్నప్పటికీ దానిని అమలు చేయడం లేదని తెలంగాణ గిరిజన సంఘం వివిధ సర్వేల్లో తేలిందని వెంటనే గిరిజన సంక్షేమ కమిషనర్ క్రింది స్థాయి హాస్టల్‌లను పర్యవేక్షించాలని గిరిజన సంఘం ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామనానరు. కార్యక్రమంలో వివిధ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు, రాష్ట్ర కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

'ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయాలి'

నవతెలంగాణ-కొల్లాపూర్

పెండింగ్‌లో ఉన్న స్కాలర్ షిప్స్, ఫీజు రియంబర్స్‌మెంట్ వెంటనే విడుదల చేయాలని బీఆర్ఎస్వీ విద్యార్థి సంఘం జిల్లా నాయకుడు డి.శేఖర్ శుక్రవారం కొల్లాపూర్‌లో ప్రభుత్వ జూనియర్ కళాశాలను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్‌లో ఉన్న స్కాలర్షిప్, ఫీజురీయంబర్స్‌మెంట్ వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా 8వేల కోట్ల రూపాయలు పెండింగ్లో ఉండగా రాష్ట్ర ప్రభుత్వం కనీసం స్పందించడం లేదని తక్షణమే పెండింగ్‌లో ఉన్న బకాయిలను చెల్లించాలని కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన నాటి నుండి నేటి వరకు విద్యారంగం పై కనీసం నోరు మెదపలేదని విద్యారంగానికి నేటి వరకు విద్యాశాఖ మంత్రిని కేటాయించకపోవడంలో అతర్యం ఏమిటి అని కొత్త సీసాలో పాత సారా అన్నా చందంగా ప్రభుత్వ పాలన తీరు ఉందని బకాయిలు పెండిగ్‌లో ఉండటం వలన పేద విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ప్రైవేటు, కార్పొరేట్ యాజమాన్యాలు విద్యార్థులకు సర్టిఫికెట్లు అందించేందుకు బకాయిలతో ముడిపెడుతున్నారని తక్షణమే బకాయిలను చెల్లించాలని వారు డిమాండ్ చేశారు లేని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు చేపడతామన్నారు. కార్యక్రమంలో సాయి, పరమేష్, శంకర్, తేజ, పవన్, మహేష్, మనోజ్, భరత్ పాల్గొన్నారు.

ఆదివాసీలను విస్మరిస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు

నవ తెలంగాణ- కొల్లాపూర్

ఆదివాసి చెంచులను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విస్మరిస్తున్నాయని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు డి.ఈశ్వర్ అన్నారు. శుక్రవారం కొల్లాపూర్ మండలంలోని ఎల్లూరు చెంచుగూడెంలో సమావేశం ఏర్పాటు చేసి వారి స్థితిగతులను తెలుసుకున్నారు. ఆ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనేక సమస్యలు తమ దృష్టికి వచ్చాయని అడవిలో ఉన్న చెంచులను వారి బ్రతుకులను బాగు చేస్తామని తీసుకొచ్చి చెంచులను పట్టించుకోకుండా విస్మరించిందని ఆవేదన వ్యక్తం చేశారు. నేటికీ చెంచులకు రేషన్ కార్డులు, ఆధార్ కార్డులు, సాగు భూములు, విద్య వైద్యం లేక నానాక ఇబ్బందులు పడుతున్నా ప్రభుత్వాలు పట్టించుకో కాకపోవడం దుర్మార్గమన్నారు. చెంచులకు యుద్ధ ప్రాతిపదికన నిధులు కేటాయించి వారిని అన్ని విధాల ఆదుకోవాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఆవాజ్ సంఘం జిల్లా నాయకులు సలీం, చెంచుల సంఘం నాయకులు నిమ్మల శివ, చెంచు సంఘం కార్యదర్శి వెంకటయ్య, ఎం.లింగస్వామి, వెంకటేశ్వర్లు, పరమేష్, తదితరులు పాల్గొన్నారు.

జర్నలిస్ట్ మల్లెల కర్ణాకర్ మృతి తీరని లోటు

- ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు, మానవతా వాది జట్టి ధర్మరాజు

నవతెలంగాణ-నాగర్‌కర్నూల్ రూరల్

సమాజానికి సేవ చేసే వృత్తి జర్నలిస్టు వృత్తి అని, అలాంటి వృత్తిలో ఉన్న కర్ణాకర్ మృతి చెందడం సమాజానికి తీరని లోటని ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు, మానవతావాది జెట్టి ధర్మరాజు అన్నారు. జిల్లా కేంద్రంలో శుక్రవారం మల్లెల కర్ణాకర్ అంతిమయాత్రలో జర్నలిస్టులుతో పాటు పాల్గొన్నారు. పట్టణంలోని అంబేద్కర్ కూడలి వద్ద మల్లెల కర్ణాకర్ చిత్రపటానికి పూల మాలవేసి ఘనంగా నివాళులర్పించారు.

మంచి ప్రవర్తనతో మెలగాలి : ఎస్సై

నవతెలంగాణ - ఊరుకొండ

ఊరుకొండ పోలీస్ స్టేషన్ పరిధిలో గల రౌడీషీటర్లు మంచి ప్రవర్తన కలిగి ఉండాలని సంఘ విద్రోహ చర్యలకు పాల్పడితే కఠినమైన చర్యలు తీసుకుంటామని ఎస్సై వీరబాబు హెచ్చరించారు. శుక్రవారం మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ పరిధిలో గల రౌడీషీటర్లను స్థానిక పోలీస్ స్టేషన్‌కు పిలిపించి సత్ప్రవర్తనపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ రౌడీ షీటర్లు చాలామంది క్షణికావేశంలో నేరాలు చేయటం వల్ల షీట్లు తెరవపడ్డాయని, అంతమాత్రానికే కృంగిపోవద్దని, ముందుందు ఎటువంటి నేరాలకు పాల్పడకుండా మంచి ప్రవర్తనతో మెలగాలని సూచించారు. ఎటువంటి సంఘ విద్రోహ చర్యలకు పాల్పడొద్దని హెచ్చరించారు. అదేవిధంగా సత్ప్రవర్తనతో మెలుగుతున్న వారిని గుర్తించి వారిపై ఉన్న షీట్లు క్లోజ్ చేయడానికి పై అధికారులతో చర్చించి తదనుగుణంగా చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, కుండ మండల పరిధిలోని రౌడీషీటర్లు, పాల్గొన్నారు.

రైతులు తమ పంటలను విధిగా నమోదు చేసుకోవాలి

- మండల వ్యవసాయ అధికారి కమల్ కుమార్



నవతెలంగాణ - తిమ్మాజిపేట

సర్వే నెంబర్ వారిగా వేసిన పంటలను రైతులు తమ పొలాల్లో ఉండి విధిగా నమోదు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి కమల్ కుమార్ అన్నారు. శుక్రవారం మండలంలోని ఏడు క్లస్టర్ గ్రామాల ఏఈఓలు వానాకాలం ఆరుతడి పంటలైన పత్తి, మొక్కజొన్న, కంది, జొన్న వంటి పంటల నమోదు ప్రారంభించారు. 40 శాతం పంటల నమోదు జరిగిందని వ్యవసాయ అధికారి తెలిపారు. సర్వే నెంబర్ వారిగా రైతులు వేసిన పంటలను వ్యవసాయ విస్తరణ అధికారులు నమోదు చేస్తున్నారని రైతులు తమ పొలాల్లో ఉండి తమ పంటలను విధిగా నమోదు చేసుకోవాలన్నారు. తద్వారా ప్రభుత్వం కొనుగోలు చేసే సమయంలో ఎలాంటి ఇబ్బందులు ఉండవని తెలిపారు. పంటలో ఏదైనా చీడపీడలు, తెగుళ్లను గమనించినట్లయితే వెంటనే వ్యవసాయ అధికారులను సంప్రదించి తగు సలహా సూచనల మేరకే రసాయనిక మందులను వాడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఈవోలు సాయిరాం, శేఖర్, విజయ్ కుమార్, సంతోష, సాయిత, అబ్దుల్లా, శివసాగర్ ఉన్నారు.

విద్యారంగ సమస్యలు పరిష్కరించాలి

- ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి యం.తారాసింగ్ నాయక్
- పెండింగ్ స్కాలర్షిప్, ఫీజు రియంబర్స్‌మెంట్ తక్షణమే విడుదల చేయాలి

నవ తెలంగాణ-కందనూలు

విద్యారంగ సమస్యలు పరిష్కరించాని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి యం.తారాసింగ్ నాయక్ డిమాండ్ చేశారు. శుక్రవారం జిల్లా కేంద్రంలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో విద్యార్థులు భారీ ర్యాలీతో కలెక్టరేట్ ముట్టడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోటి ఆశలతో కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణలో ఉన్నత విద్య అంధకారంలోకి నెట్టబడిందన్నారు. తెలంగాణ రాష్ట్రం వచ్చిన అనంతరం బీఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్ళ పరిపాలించిన పేద విద్యార్థుల చదువులపై చిన్నచూపు సూపిందన్నారు. పేద విద్యార్థులు అందులో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ సామాజికంగా వెనకబడ్డ విద్యార్థులు ఉన్నత చదువులకు స్కాలర్షిప్, ఫీజు రియంబర్స్‌మెంట్ పై ఆధారపడి చదువుతుందన్నారు. గత ఆరేళ్ల నుంచి విద్యార్థులకు స్కాలర్షిప్,



ఫీజు రియంబర్స్‌మెంట్ చెల్లించకపోవడంతో పేద విద్యార్థులు చదువులకు దూరమవుతున్నారన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఏడాదికి 14 లక్షల మంది విద్యార్థులు స్కాలర్షిప్ కోసం దరఖాస్తు చేసుకుంటున్నారన్నారు. వీరికి ఏడాదికి మూడు వేల కోట్ల రూపాయలు అవసరం కాగా గత ఆరేళ్ల నుంచి రూ.8,214 కోట్లు బకాయి ఉందన్నారు. విద్యార్థులు ఆందోళన చేసేటప్పుడు ప్రభుత్వం టోకెన్లు దారి చేయడం తప్ప ట్రెజరీల నుంచి ఒక్క రూపాయి కూడా నిధులు విడుదల కాకపోవడం సిగ్గుచేటన్నారు. ప్రభుత్వం పాలకులు మారిన విద్యార్థుల జీవితాలు మారడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే పెండింగ్‌లో ఉన్న ఫీజు బకాయిలను విడుదల చేసి కళాశాలలో మధ్యాహ్న భోజనం అమలు చేయాలని ఖాళీగా ఉన్న లక్షల పోస్టులను భర్తీ చేయాలని వారు డిమాండ్ చేశారు. అదేవిధంగా జిల్లా కేంద్రంలో ఉన్న ప్రభుత్వ జూనియర్ కళాశాలకు కూలిపోతున్న స్థానికంగా ఉన్న ప్రజాప్రతినిధులు పట్టించుకోకపోవడం వల్లే విద్యార్థులు విద్యకు దూరమవుతున్నారన్నారు. తక్షణమే జూనియర్ కళాశాల నూతన భవనం నిర్మించాలన్నారు. విద్యా సంవత్సరం ప్రారంభమై నెల గడిచినా హాస్టల్ విద్యార్థులకు ఇప్పటి వరకు నోట్‌బుక్స్ ఇవ్వలేని పరిస్థితిలో ఈ రాష్ట్ర ప్రభుత్వం ఉందని వారు విమర్శించారు. అనేక ఇబ్బందులు గురవుతున్నారని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తక్షణమే హాస్టల్లో దుప్పట్లు, ప్లేట్లు, గ్లాసులు, నోట్‌బుక్స్ పంపిణీ చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు ఎండీ.సయ్యద్, ఉపాధ్యక్షులు రాజేష్, గణేష్, శివ, తదితరులు పాల్గొన్నారు.

పర్యావరణాన్ని కాపాడాల్సిన బాధ్యత పౌరులదే

- శాఖ జిల్లా సైన్స్ అధికారి రాజశేఖర్ రావు

నవతెలంగాణ-కందనూలు

పర్యావరణాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత భావిపౌరులపైనే ఉందని విద్యా శాఖ జిల్లా సైన్స్ అధికారి రాజశేఖర్ రావు అన్నారు. శుక్రవారం డైరెక్టర్ ఎన్జీసీ తెలంగాణ, పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ హైదరాబాదు వారి ఆదేశాల మేరకు తెలంగాణ నేషనల్ గ్రీన్ కోర్ ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా భూమి పునరుద్ధరణ, ఎడారీకరణ, కరువును తట్టుకోవడం అనే అంశంపైన



జాతీయ హరిత దళం క్లబ్ ఏర్పాటు చేసిన పాఠశాలలకు జిల్లాస్థాయి పోస్టర్ మేకింగ్, కవితల పోటీలు జిల్లా కేంద్రంలోని నేషనల్ హైస్కూల్ నందు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా జిల్లా విద్యా శాఖ జిల్లా సైన్స్ అధికారి రాజశేఖర్‌రావు, అకడమిక్ మానిటరింగ్ అధికారి షర్ఫుద్దిన్, మహానంది, కమ్యూనిటీ మొబిలైజింగ్ ఆఫీసర్ వెంకట్, న్యాయ నిర్ణేతలుగా మురళీధర్ రావు, సత్యం, నేషనల్ హైస్కూల్ హెడ్ మాస్టర్ రవికుమార్ హాజరై మాట్లాడుతూ నేటిరోజుల్లో నేల పర్యావరణం కలుషితం కావడంతో నేల ఆరోగ్యం ఎలా క్షీణిస్తుందో చక్కగా వివరించారు. అడవుల నిర్మూలన వలన ఎడారీకరణ ఏర్పాడుతుందన్నారు. వాతావరణంలో ఆకస్మికమైన మార్పులు సంభవించడం వల్ల కరువు కాటకాలు సంభవిస్తున్నాయన్నారు. మన పర్యావరణాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత భావిపౌరులైన మీ అందరిపైన ఉన్నదని కాలుష్యాన్ని నివారించడానికి ప్రతి విద్యార్థి ఇంటిలో, పాఠశాలలో, బహిరంగ ప్రదేశాలలో మొక్కలను నాటి కాలుష్య రహిత సమాజానికి చేయూత అందించాలని చిన్నారులను కోరారు. పర్యావరణ పరిరక్షణకు విధిగా ప్రతి ఒక్కరూ చెట్లను నాటాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో జిల్లాలోని 50 ఎన్జీసీ పాఠశాలల నుండి గైడ్ టీచర్‌లు, మొత్తం 100 మంది విద్యార్థిని, విద్యార్థులు, 50 మంది గైడ్ టీచర్లు పాల్గొన్నారు. అనంతరం విజేతలకు ప్రశంసాపత్రాలను మెమొంటోలను, పార్టిసిపేషన్ సర్టిఫికెట్లను అందజేశారు.

విద్యార్థులు చదువుతోపాటు క్రీడలపై దృష్టి సారించాలి

- ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

నవతెలంగాణ- కల్వకుర్తి

విద్యార్థులు ప్రాథమిక దశ నుంచే చదువుతోపాటు క్రీడలపై దృష్టి సారిస్తే వారికి మంచి భవిష్యత్తు ఉంటుందని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. పట్టణం సమీపంలోని మినీ స్టేడియంలో రాష్ట్రస్థాయి బాలికల ఫుట్‌బాల్ పోటీలను శుక్రవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా జ్యోతి ప్రజ్వల చేసి క్రీడా పతాకాన్ని ఆవిష్కరించారు. విద్యార్థుల చేత ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కల్వకుర్తిలో రాష్ట్రస్థాయి ఫుట్‌బాల్ పోటీలు నిర్వహించడం అభినందనీయమన్నారు. ఉమ్మడి పది జిల్లాల నుంచి క్రీడాకారులు రావడం



చాలా సంతోషంగా ఉందని, ఈ పోటీలలో పాల్గొని క్రీడాకారులు ఉత్తమ ప్రతిభ కనబరచాలని కోరారు. ప్రతి జట్టు బహుమతి సాధించేందుకు పోరాడాలన్నారు. తెలంగాణ రాష్ట్రంలో అధికారంలో ఉన్న రేవంత్ రెడ్డి ప్రభుత్వం విద్యతోపాటు క్రీడల అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళిక రూపొందిస్తుందన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు క్రీడలపై దృష్టి సారిస్తే వారు ఉన్నత శిఖరాలకు చేరుకుంటారన్నారు. క్రీడలలో పాల్గొనే విద్యార్థులకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ సత్యం, మాజీ సర్పంచ్ ఆనంద్ కుమార్, కౌన్సిలర్ ఎజాస్, గోరటి శ్రీనివాసులు, కాంగ్రెస్ నాయకులు భూపతిరెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, సంతోష్ యాదవ్, ఆశాదీప్ రెడ్డి పాల్గొన్నారు.

ఆర్టీసీ బస్సులు ప్రారంభం

కల్వకుర్తి టౌన్ : కల్వకుర్తి ఆర్టీసీ డిపో నుంచి వివిధ రూట్లలో వెళ్లే కొత్త బస్సులను స్థానిక ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి శుక్రవారం ప్రారంభించారు. కల్వకుర్తి నుంచి గోకారం, చంద్రాయన్‌పల్లి గ్రామాల మీదుగా చారకొండ గ్రామానికి వెళ్లే బస్సు ప్రారంభించగా, కల్వకుర్తి నుంచి సీఎం సొంత గ్రామం కొండారెడ్డిపల్లి మీదుగా మద్దిమడుగు గ్రామానికి వెళ్లే మరో బస్సును ఆయన జండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కొద్దీ దూరం ఆర్టీసీ బస్సులు నడిపారు. కార్యక్రమంలో ఆర్టీసీ డిఎం



సుభాషిని, మాజీ సర్పంచ్ ఆనంద్ కుమార్, కౌన్సిలర్లు ఏజాస్, గోరేటి శ్రీనివాసరెడ్డి, చిన్న రాంరెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు మిరియాల శ్రీనివాస్ రెడ్డి, సంతు యాదవ్ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

వారంలో ఒకరోజు డ్రై డే కచ్చితంగా పాటించాలి

- జిల్లా వైద్య, అరోగ్య శాఖ అధికారి డాక్టర్ కె.సుధాకర్ లాల్

నవ తెలంగాణ-కందనూలు

వారంలో ఒకరోజు డ్రై డే కచ్చితంగా పాటించేలా చూడాలని జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డా కె సుధాకర్ లాల్ వైద్య సిబ్బందికి సూచించారు. శుక్రవారం నాగర్‌కర్నూల్ మున్సిపాలిటి పరిధిలోని దేశీటిక్యాల వార్డ్‌లో వైద్య సిబ్బంది నిర్వహిస్తున్న డ్రై డే ను ఆయన పరిశీలించారు. అనంతరం ఆయన వైద్య సిబ్బందితో మాట్లాడుతూ ప్రతి ఒక్కరు వారి ఇంటి చుట్టుపక్కల పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, నీటి నిల్వ లేకుండా చూడాలని గ్రామంలోని ప్రతి ఇంటికి వెళ్లి నీటి నిల్వ లేకుండా చూసుకునేల అవగాహన కల్పించాలని సిబ్బందికి సూచించారు. దోమకాటు వల్ల డెంగీ, మలేరియా లాంటి జ్వరం వస్తుందన్నారు. ఇంట్లో వాడని పాత్రల్లో నీరు నిల్వ ఉండకుండా చూడాలని, పూలకుండీలు, ఫ్రిజ్ లో నీటిని ఎప్పటికప్పుడు శుభ్రం చేసుకోవడం ద్వారా దోమలను నివారించవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్‌హెచ్‌ఎం, డీపీఓ, రెనయ్య, డా.నారాయణ స్వామి, అసిస్టెంట్ మలేరియా అధికారి ఆర్.శ్రీనివాసులు, సిబ్బంది పాల్గొన్నారు.





ఉప్పునుంతల : మండలంలోని అన్ని గ్రామాలలో శుక్రవారం ఆయా గ్రామాలకు సంబంధించిన ఏఎన్ఎం, ఆశా వర్కర్, అంగన్వాడీలు డ్రై డేను నిర్వహించారు. ఉప్పునుంతల, కంసానిపల్లి గ్రామాల్లో డ్రై డేను మండల వైద్యాధికారి బిక్కులాల్ నాయక్ స్వయంగా వీధి వాడలలో మురికి కాల్వలను సందర్శించి ప్రజలకు వర్షాకాలం సీజనల్ వ్యాధుల పట్ల దోమలు వ్యాప్తి చెందకుండా పలు సూచనలపై అవగాహన కల్పించారు. మండల వైద్యాధికారితో పాటు ఎంఎల్‌హెచ్‌పీ రజిని, ఏఎన్ఎం, ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులకు కన్నీటి వీడ్కోలు..







నవతెలంగాణ-కల్వకుర్తి

ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలను తీర్చిదిద్ది విద్యార్థులకు ఉన్నతమైన విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులు బదిలీ కావడంతో వారికి కల్వకుర్తి మండలం లింగసానిపల్లి విద్యార్థులు, గ్రామస్తులు కన్నీటి వీడ్కోలు పలికారు. ఉపాధ్యాయులు బి.చంద్రశేఖర్, ఆర్.మహేశ్వరి, సిహెచ్.వెంకటేష్, మహేశ్వరం ప్రభుత్వం ఇటీవల నిర్వహించిన బదిలీలలో భాగంగా ఇతర ప్రాంతాలకు బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన వీడ్కోలు సభ ఉద్వేగ భరిత వాతావరణంలో కొనసాగింది. బదిలీ అయిన ఉపాధ్యాయులను గ్రామస్తులు, విద్యార్థులు గ్రామంలో ఊరేగించారు. విద్యార్థులు ఉపాధ్యాయులను పట్టుకుని బోరున విలపించారు. మా పాఠశాలను వదిలి వెళ్ళొద్దంటూ ఉద్వేగానికి గురయ్యారు. దీంతో అక్కడికి వచ్చిన విద్యార్థుల తల్లిదండ్రులు సైతం కన్నీటి పర్యంతమయ్యారు. కార్యక్రమానికి టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు జంగయ్య ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ ఇక్కడ పని చేసిన ఉపాధ్యాయులు ఎంతో చిత్తశుద్ధితో విద్యార్థులకు పాఠాలు బోధించడం కాకుండా పాఠశాలని అన్ని రంగాలలో అభివృద్ధి చేయడానికి చేసిన కృషి, పాఠశాల విస్తరణ కోసం గ్రామస్తుల సహకారంతో ఉపాధ్యాయులు దాదాపు 700 గజాల స్థలం సేకరించడం అభినం దనీయమన్నారు. అనంతరం గ్రామస్తులు ఉపాధ్యాయులకు పూలమాలలు శాలువాతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో గుండూర్ కాంప్లెక్స్ ప్రధానో పాధ్యాయులు డి.వెంకటయ్య, వివిధ గ్రామాల ఉపాధ్యాయులు టీఎస్ యూటీ ఎఫ్ రాష్ట్ర నాయకులు పాల్గొన్నారు.

ఉప్పునుంతల : బాలుర ప్రాథమిక పాఠశాల ఉప్పునుంతలలో శుక్రవారం ఆత్మీయ వీడ్కోలు, స్వాగతం కార్యక్రమాన్ని ప్రధానోపాధ్యాయులు బాలమణి అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాఠశాల సముదాయం ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ రెడ్డి, గ్రామ పెద్దలు కట్ట అనంత రెడ్డి, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్ పర్సన్ అరుణ పాల్గొన్నారు. పాఠశాల అభివృద్ధికి, విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడానికి కృషి చేసి బదిలీపైన వెళ్లిన ప్రధానోపాధ్యాయులు లక్ష్మీనారాయణ, ఉపాధ్యాయులు శ్రీనివాసులు, పద్మావతిలను శాలువా, పూలమాలలతో ఉపాధ్యాయులు గాజుల వెంకటేష్, విద్యార్థుల తల్లిదండ్రులు ఘనంగా సన్మానించి, వారి సేవలను కొనియాడారు. అదేవిధంగా వారి స్థానంలో బదిలీపైన పాఠశాలకు వచ్చిన ఉపాధ్యాయులు శ్రీనివాసులు, ఉపాధ్యాయురాలు చందనలను సన్మానించి సాదరంగా ఆహ్వానించారు. కార్యక్రమంలో సింగిల్ విండో డైరెక్టర్ ఆలూరి శ్రీనివాసులు, గ్రామ పెద్దలు పాత్కుల రామచంద్రయ్య, డీటీఎఫ్ నాయకులు రామస్వామి, సమీప పాఠశాలల ఉపాధ్యాయులు జానకి రాములు, శ్రీనివాసులు, విద్యార్థుల తల్లిదండ్రులు బొల్లె పర్వతాలు, ఆలూరి వెంకటేష్, కాలూరి భారతి, భాజ అనిత, ఆలూరి సుహాసిని, మధనాగుల కవిత, విద్యార్థులు పాల్గొన్నారు.

వెల్దండ : మండల పరిధిలోని రాచూరు గ్రామ ప్రాథమిక పాఠశాలలో గత 8ఏళ్లుగా విద్యార్థులకు విద్యా బోధన చేసి బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయ బృందాన్ని శుక్రవారం యూత్ కాంగ్రెస్ జిల్లా నాయకులు పడకంటి వెంకటేష్ ఆధ్వర్యంలో శాలువా కప్పి వీడ్కోలు పలికారు. ఉత్తమ చదువులు చెప్పే ఉపాధ్యాయులకు విద్యార్థులు ఎల్లవేళలా రుణపడి ఉంటారన్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకట్ రెడ్డి, ఉపాధ్యాయులు నారాయణ, శ్రీనివాస్, జ్యోష్న, శ్రీలత ఉన్నారు.



పెండింగ్ వేతనాలను చెల్లించాలి : సీఐటీయూ

పెంట్లవెల్లి : గ్రామపంచాయతీ వర్కర్లకు పెండింగ్ వేతనాలను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేస్తూ సీఐటీయూ ఆధ్వర్యంలో శుక్రవారం ఎంపీడీవో కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఇందులో భాగంగా వివిధ డిమాండ్లతో కూడిన వినతిపత్రం జూనియర్ అసిస్టెంట్ వెంకటస్వామికి అందజేశారు. ఈ సంద ర్భంగా ఈశ్వర్ మాట్లాడుతూ గ్రామపంచాయతీ వర్కర్లకు 10నెలల నుంచి జీతాలు ఇవ్వకుంటే వారు ఎలా జీవనం కొనసాగిస్తారని వారు రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. చాలీచాలని వేతనాలతో వెట్టి చాకిరి చేయించుకుంటూ వారి కడుపులు మాడుతున్న కార్మికులకు ఎందుకు వేతనాలు ఇవ్వరని వారు ప్రశ్నించారు. రెక్క ఆడితే గాని డొక్కాడని పేద బతుకులతో పాలకులు నిర్లక్ష్యం చేయడం దుర్మార్గమన్నారు. పది రోజులలో పెండింగ్ వేతనాలు చెల్లించకుంటే రాష్ట్రవ్యాప్తంగా నిరవధిక సమ్మె చేస్తామని వారు రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. కార్మికులకు సబ్బులు, నూనెలు, ఈఎస్ఐ, పీఎఫ్ సౌకర్యం కల్పించి గుర్తింపు కార్డులు ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా కోశాధికారి చిట్టెమ్మ, అధ్యక్షులు కృష్ణయ్య, నాయకులు రాము, లక్ష్మి, చందు, ఈశ్వర్, చేన్నమ్మ, కాశీం, మైబు, జ్యోతి పాల్గొన్నారు.

11వార్డులో డ్రై డే



కొల్లాపూర్ రూరల్ : 'ఫ్రైడే డ్రై డే'లో భాగంగా శుక్రవారం కొల్లాపూర్ మున్సిపల్ పరిధిలోని 11వ వార్డులో కౌన్సిలర్ బొరెల్లి కరుణ మహేష్ ప్రజల కు చెత్త చేదారం, నీరు నిల్వ ఉండటం వలన దోమలు వ్యాపిస్తాయని, దోమలు వ్యాపించకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, వర్షాకాలంలో రోగాలు ప్రబలకుండా పాటించాల్సిన ముందస్తు జాగ్రత్తల గురించి ప్రజలకు స్వయంగా అవగాహన కల్పించారు. అదేవిధంగా వార్డులో ముళ్ళచెట్లను, చెత్తాచెదారంను జేసీబీ సహాయంతో తొలగించారు. అనంతరం వార్డులోని అంగన్వాడీ కేంద్రాన్ని తనిఖీ చేసి పిల్లలకు అందిస్తున్న పోషక ఆహారం గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం వార్డులోని యూపీఎస్ పాఠశాలను సందర్శించి విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. మంత్రి జూపల్లి కృష్ణారావు సహాయ సహకారాలతో వార్డులో పలు అభివృద్ధి పనులు చేపట్టబోతున్నామని, వార్డు అభివృద్ధికి సహకరిస్తున్న వారికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు ఆఫీసర్, మున్సిపల్ సిబ్బంది, వార్డు ప్రజలు ఉన్నారు.

జిల్లా డాన్స్ మాస్టర్స్ కమిటీ ఏర్పాటు

నాగర్‌కర్నూల్ రూరల్ : పట్టణంలో ఏర్పాటు చేసిన ఒక ప్రైవేటు సమావేశంలో జిల్లా డాన్స్ మాస్టర్స్ యూనియన్‌ను ఏర్పాటు చేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పోలోజి సత్యం మాస్టర్, మురళీధర్, దేవేంద్ర చారి పాల్గొన్నారు. కమిటీకి సలహాదారులుగా జి.మురళీధర్ రావు, అధ్యక్షు లుగా పోలోజు సత్యం మాస్టర్, అధ్యక్షులుగా భీముడు మాస్టర్, ప్రధాన కార్యద ర్శిగా అచ్చంపేట రాజు మాస్టర్, ఉపాధ్యక్షులుగా శేఖర్ మాస్టర్, నాగరాజు, విజయ్ మాస్టర్లు సంయుక్త కార్యదర్శిగా భరత్ మాస్టర్, కోశాధికారిగా రోజా మాస్టర్, ఆర్గనైజింగ్ కార్యదర్శిగా వెంకటేష్, ప్రచార కార్యదర్శిగా యాదగిరిలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యక్రమంలో డాన్స్ మాస్టర్స్ పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం

నవతెలంగాణ-బిజినేపల్లి

మండలంలోని బైండ్ల పెద్ద రాములు మరణించారు. వారి కుటుంబాన్ని రైతు మండల సమితి మాజీ అధ్యక్షులు నెల్లికంటి మహేశ్వర్ రెడ్డి పరామర్శించి, వారి కుటుంబానికి రూ.5వేలు ఆర్థిక సహాయం అందజేశారు.

మండల స్పెషల్ ఆఫీసర్‌గా నాగేందర్

ఉప్పునుంతల : ఇటీవల ఎంపీపీ పదవి కాలం గతవారం బుధవారం ముగియడం అందరికీ తెలిసిన విషయమే కాగా ప్రభుత్వం మండల పరిషత్ కార్యాలయాలకు ప్రత్యేక అధికారులను ఈ నెల 4న నియమించింది. ఇకపై మండలం స్పెషల్ ఆఫీసర్ పాలనలో నడవనున్నాయి. ఉప్పునుంతల మండలానికి ప్రత్యేక అధికారి గా జిల్లాస్థాయి ల్యాండ్ సర్వేర్ నాగేందర్‌ను నియమించింది. మండల స్పెషల్ ఆఫీసర్‌గా బాధ్యతలు చేపట్టిన నాగేందర్ మాట్లాడుతూ మండలంలోని అందరి సహకారంతో ప్రణాళికలు, లక్ష్యాలకు అనుగుణంగా ముందుకు అడుగులు వేస్తా మన్నారు. కలెక్టర్, ఎమ్మెల్యే ఆదేశాల మేరకు ప్రభుత్వం ప్రజల కొరకు ఏ కార్యక్ర మం నిర్వహించిన చిత్తశుద్ధితో విధులు నిర్వహిస్తూ ఎంపీడీవో, యంత్రాంగాన్ని, గ్రామ పంచాయతీ కార్యదర్శులా సామాన్యయం చేసుకుంటూ ప్రజల సమస్యల పట్ల, ప్రభుత్వ లక్ష్యాలను సాధిస్తామన్నారు.

నూతన ఎంపీడీవోగా మోహన్ లాల్

నవతెలంగాణ-ఉప్పునుంతల

మండలం ఎంపీడీవోగా ఉన్న లక్ష్మణరావు పదవిరమణ పొందగా ఆయన స్థానంలో నూతనంగా ఎంపీడీవో బి.మోహన్ లాల్ బాధ్యత లు చేపట్టారు. ఎంపీడీవో మోహన్‌లాల్ మాట్లాడుతూ స్థానిక శాసనసభ్యులు, జిల్లా కలెక్టర్, మండల స్పెషల్ ఆఫీసర్ ఆదేశాలు పాటిస్తూ ప్రజలకు, గ్రామ స్థాయి, మండలస్థాయి అధికారులకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి బాధ్యతాయుతంగా అభివృద్ధి పనులలో నా యొక్క విధులు నిర్వహిస్తామన్నారు.

జర్నలిస్టులపై దాడి హేయమైన చర్య

- మండల ప్రెస్ క్లబ్ సభ్యులు

ఊరుకొండ : ఉద్యోగుల నిరసన కార్యక్రమానికి కవరేజ్ కోసం వెళ్ళిన జీ-తెలుగు రిపోర్టర్‌పై పోలీసులు దాడికి పాల్పడడం హేయమైన చర్య అని జర్నలిస్టులపై దాడికి పాల్పడిన పోలీసులను వెంటనే విధుల నుండి తొలగించాలని మండల ప్రెస్‌క్లబ్ సభ్యులు డిమాండ్ చేశారు. శుక్రవారం మండల పోలీస్ స్టేషన్ ఆవరణలో జర్నలిస్టులపై పోలీసుల దాడికి నిరసనగా మండల ప్రెస్‌క్లబ్ సభ్యులు మండల కేంద్రంలో నిరసన వ్యక్తం చేసి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. కార్యక్రమంలో మండల ప్రెస్ క్లబ్ సభ్యులు వివేక్ గౌడ్, రాజు రెడ్డి, అమీర్, వెంకటేష్, యూసుఫ్ ఉన్నారు.



ఘనంగా వన మహోత్సవం

నవ తెలంగాణ - నారాయణపేట

నారాయణపేట మండలంలోని జాజాపురం గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో శుక్రవారం 75వ వన మహోత్సవంను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డీపీఓ సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి విద్యార్థి ఓ చెట్టును దత్తత తీసుకొని పర్యావరణాన్ని కాపాడాలని అన్నారు. చెట్ల నుంచి అనేక రకాలైనటువంటి లాభాలు కలుగుతాయని, పండ్లు, కూరగాయలు, ఔషధ మొక్కలు లభిస్తాయని, వర్షాలు విరివిరిగా పడడం జరుగుతుందని అన్నారు.జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు భారతి మాట్లాడుతూ పాఠశాలలో 150 మొక్కలు నాటడం జరిగిందని, వాటిలో దానిమ్మ,జామ, బొప్పాయి, పూలు రకరకాల మొక్కలు నాటడం జరిగిందని అన్నారు. ప్రతి విద్యార్థి మొక్కను దత్తత తీసుకొని సౌరక్షించే బాధ్యత విద్యార్థులదేనని తెలిపారు. చెట్ల నుంచి అనేక రకాలైన ఉపయోగాలు ఉంటాయని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో నారాయణపేట ఎంపీడీవో బాలాజీ, స్పెషల్ ఆఫీసర్ శ్రీ రంగారావు, ఏ పీ ఓ ప్రవీణ్ కుమార్, టెక్నికల్ అసిస్టెంట్ రాధా, గ్రామ పంచాయతీ కార్యదర్శి సుమలత, పాఠశాల సిబ్బంది విజయ, మధుసూదన్ రావు, హెచ్. భాను ప్రకాష్, లక్ష్మణ్, శ్రీదేవి, నరసింహ నర్సిములు, ప్రతాప్, శశిరేఖ, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు నాగభూషణంగౌడ్, శ్రీదేవి ఉపాధ్యాయ బృందం విద్యార్థినీ, విద్యార్థులు, గ్రామ పంచాయతీ సిబ్బంది సురేష్, అంగన్వాడీ టీచర్స్ అనంతమ్మ పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి

- మండల ప్రత్యేక అధికారి జీవరత్నం



నవ తెలంగాణ - ఊట్కూర్

విరివిగా మొక్కలు నాటి పర్యావరణాన్ని పరిరక్షించాలని మండల ప్రత్యేక అధికారి జీవరత్నం , ఎంపీడీవో ధనంజయ గౌడ్ అన్నారు. శుక్రవారం మండలంలోని మొగ్దుంపూర్ గ్రామంలో వన మహోత్సవంలో భాగంగా మొక్కలు నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండల వ్యాప్తంగా ఉన్న రహదారుల వెంబడి ఖాళీ ప్రదేశాలలోను అన్ని ప్రభుత్వ కార్యాలయాల ఆవరణంలోనూ , పాఠశాలలోనూ మొక్కలు నాటాలని సూచించారు. కాలుష్య నివారణకు ప్రతి ఇంటి ఆవరణలో కనీసం మూడు నుంచి ఐదు మొక్కల వరకు నాటి సంరక్షించుకునే బాధ్యత తీసుకోవాలని సూచించారు. చెట్లను విరివిగా పెంచినప్పుడు మానవాళి ఆరోగ్యంగా ఉంటారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ఈసీ , టెక్నికల్ అసిస్టెంట్ , పంచాయత్ కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు.

మెనూ ప్రకారం పౌష్టికాహారం అందించాలి

- మండల ప్రత్యేక అధికారి, ఎంపీడీఓ



నవ తెలంగాణ - ఊట్కూర్

మెనూ ప్రకారం అంగన్వాడీకేంద్రాల్లోని పిల్లలకు పౌష్టికాహారం అందించాలని మండల ప్రత్యేక అధికారి జీవరత్నం, ఎంపీడీఓ ధనుంజయ గౌడ్ సూచించారు. శుక్రవారం మండలంలోని మొగ్దుంపూర్ గ్రామంలోని అంగన్వాడీ సెంటర్ పాఠశాలలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా చిన్నారులతో ప్రశ్నలు వేసి అడిగి తెలుసుకున్నారు. అనంతరం మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి వంట నిర్వాహకులతో మాట్లాడారు. ప్రతి విద్యార్థికి మెనూ ప్రకారం భోజనం వడ్డించాలని సూచించారు.

మానవ మనుగడకు మొక్కలే జీవనాధారం

- మున్సిపల్ కమిషనర్ భోగేశ్వర్లు



మక్తల్ : మక్తల్ మున్సిపాలిటీలో వనమహోత్సవంలో భాగంగా నాలుగు, ఐదు, ఏడు, ఎనిమిది, పదవ వార్డులో శుక్రవారం మొక్కల పంపిణీ కార్యక్రమం చేశారు.ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ భోగేశ్వర్లు మాట్లాడుతూ మొక్కలు మానవ మనుగడకు జీవనధారమని, మొక్కలను పెంచాలని మొక్క లను పెంచితే వర్షం సమృద్ధిగా కురుస్తుందని అన్నారు. ప్రతి ఇంటికి కనీసం నాలుగు మొక్కల చొప్పున పెంచాలని అన్నారు. ఈ కార్యక్రమం వార్డు ఆఫీసర్, ఆయావార్డు కౌన్సిలర్లు,వార్డుప్రజలు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

అంబేద్కర్ విగ్రహాన్ని తొలగిస్తే ఊరుకోం..

- ఎమ్మార్పీఎస్, ఎన్ ఎస్ సీ ఆర్ పీఎస్ నాయకులు



నవతెలంగాణ - కోస్గి

మహబూబ్నగర్ చించోలి ప్రధాన రహదారి రోడ్డు విస్తరణలో భాగంగా పట్టణంలోని శివాజీ చౌరస్తాలో ఉన్న అంబేద్కర్ విగ్రహాన్ని తొలగిస్తే సహించేది లేదని ఎమ్మార్పీఎస్ నాయకులు బ్యాగరి రాములు, ఎమ్మార్పీఎస్, ఎన్ ఎస్ సీ ఆర్ పీఎస్ నాయకులు పోకల లక్ష్మణ్ అన్నారు. శుక్రవారం శివాజీ చౌరస్తా లో ఉన్న అంబేద్కర్ విగ్రహాన్ని తొలగించరాదని దళిత, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో మున్సిపల్ కమిషనర్ శశిధర్, తహసీల్దార్ శ్రీనివాసులకు వినతిపత్రం సమర్పించారు. ప్రస్తుతం ఉన్నటువంటి స్థలం నుండి అంబేద్కర్ విగ్రహాన్ని తొలగిస్తే ఊరుకోబోమని రోడ్డు నిర్మాణం తర్వాత తిరిగి అదే స్థలంలో విగ్రహాన్ని ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం నుండి గాని ప్రభుత్వ ఉన్నత అధికారుల నుండి గాని స్పష్టమైన లిఖిత పూరిత హామీ వస్తే గాని ఒప్పుకునేది లేదని అన్నారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు బ్యాగరి రాములు ఎస్సీ ఆర్ పీ ఎస్ నాయకులు పోకల లక్ష్మణ్ , వెంకటయ్య , వివిధ ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

విదేశీ విద్యా ఉపకార వేతనానికి..

దరఖాస్తుల ఆహ్వానం

నవతెలంగాణ - నారాయణపేట

ముఖ్యమంత్రి ఓవర్సీస్ స్కాలర్షిప్ పథకం కింద విదేశీ విద్యాలయాల్లో పీజీ డాక్టరేట్ ఉన్నత విద్యను అభ్యసించాలనుకునే క్రైస్తవ మైనార్టీ విద్యార్థులను తెలంగాణ స్టేట్ క్రిస్టియన్ మైనారిటీస్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ దీపక్ జాన్, జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి ఎంఏ రషీద్ క్రైస్తవ మైనార్టీ విద్యార్థులకు 8 జూలై నుంచి 7 ఆగస్టు సాయంత్రం 5 గంటల లోపు ఆన్లైన్లో దరఖాస్తు చేసు కోవాలని అన్నారు. చివరి తేదీ ఆగస్టు 7వ తేదీ సాయంత్రం 5 గంటలకు దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు. సీఎం ఓవర్సీస్ మైనారిటీస్ విద్యార్థులు విదేశీ విద్యాలయాలలో అడ్మిషన్ తేదీ 1-1-2024 నుంచి 31-7-2024 లలో అడ్మిషన్ పొంది ఉండాలని అన్నారు. విద్యార్థుల కుటుంబ వార్షిక ఆదాయం రూ.5 లక్షల లోపు ఉండాలని, ఎంపికైన విద్యార్థులకు రూ.20 లక్షల ఉపకార వేతనంతో పాటు విమాన ప్రయాణ ఖర్చులకు రు. 60 వేలు అందించనున్నట్లు తెలిపారు. దరఖాస్తు చేసిన రెండు జిరాక్స్ కాపీలను ఐడీఓసీ రూమ్ నెంబర్ 207 జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ కార్యాలయంలో సమర్పించాలని సూచించారు.

ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను విడుదల చేయాలి : ఎస్ఎఫ్ఐ

నవతెలంగాణ - నారాయణపేట

పెండింగ్‌లో ఉన్న స్కాలర్ షిప్, ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను తక్షణమే విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ అధ్యక్షులు మోహన్, మాజీ నాయకుడు కాశప్ప డిమాండ్ చేశారు. శుక్రవారం నారాయణపేట జిల్లా కేంద్రంలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో వివిధ కళాశాల విద్యార్థులు ర్యాలీ , ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ అధ్యక్షులు మోహన్, మాజీ నాయకుడు కాశప్ప మాట్లాడుతూ కోటి ఆశలతో కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రంలో ఉన్నత విద్యా అంధకారంలో ఉందని అన్నారు. గత ఆరేళ్ల నుంచి విద్యార్థులకు ఇవ్వాల్సిన రూ. 8,214 కోట్ల ఫీజులను ప్రభుత్వం చెల్లించకపోవడం సిగ్గుచేటని అన్నారు. ప్రభుత్వం, పాలకులు మారిన కూడా విద్యార్థుల జీవితాలు మారడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రభుత్వ పాఠశాలలో మౌళిక సదుపాయాలు కరువయ్యాయని అన్నారు. మరుగు దొడ్లు, తరగతి గదుల కొరత, విద్యార్థులకు సరిపడే ఉపాధ్యాయులు లేరని, పాఠశాలలో స్వీపర్లు లేరని ఆవేదన వ్యక్తం చేశారు. పాఠశాలలు ప్రారంభమై రెండు నెలలు గడుస్తున్నా కూడా పాఠ్యపుస్తకాలు పూర్తిగా పంపిణీ కాలేదని అన్నారు. మారుమూల గ్రామాల నుంచి జిల్లా కేంద్రానికి విద్యార్థులు చదువుకోవడానికి వస్తున్నారని, ప్రతి గ్రామానికి బస్ సౌకర్యం కల్పించాలని కోరారు. ఈ సమస్యలు పరిష్కారం కానీ పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద మొత్తంలో ఆందోళన కార్యక్రమాలు చేపడ్తామని హెచ్చరించారు. అనంతరం వివిధ డిమాండ్లతో కూడిన విషయాన్ని కలెక్టరేట్ ఏవో మోహన్‌కు వినతి పత్రం సమర్పించారు. ఈ డిమాండ్ల సంబంధించి సమాచారం కలెక్టర్ కు చేరవేస్తానని ఏవో హామీ ఇవ్వడంతో ధర్నా విరమించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కన్వీనర్ పవన్, నయిమ్, అనిల్ , విద్యార్థులు పాల్గొన్నారు.



అపరిచిత వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

- ట్రాఫిక్ కానిస్టేబుల్ దేవేందర్



నవతెలంగాణ - నారాయణపేట

నారాయణపేట జిల్లా కేంద్రంలోని ఓల్డ్ బస్టాండ్ దగ్గర ట్రాఫిక్ పోలీసులు వాహనదారులకు, విద్యార్థులకు రోడ్డు భద్రత నియమాలపై, సైబర్ నేరాలు, అపరిచిత వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలని అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ కానిస్టేబుల్ దేవేందర్ మాట్లాడుతూ విద్యార్థులు అపరిచిత వ్యక్తులు నుంచి అప్రమత్తంగా ఉండాలని , స్కూల్ నుంచి ఇంటికి వెళ్లే వరకు జాగ్రత్తగా వెళ్లాలని , ఎవరైనా కొత్త వ్యక్తులు తినుబండారాలు ఇస్తే తీసుకోరాదని, ఎవ్వరిని నమ్మరాదని సూచించారు. అత్యవసర సమయంలో డయల్ 100 కి కాల్ చేసి సమాచారం ఇవ్వాలని సూచించారు. రోడ్డు భద్రతా నియమాలు వాహనదారులు పాటించాలని, మద్యం సేవించి వాహనాలు నడపరాదని, మైనర్ డ్రైవింగ్ చేయ రాదని, త్రిబుల్ రైడింగ్ బైక్ నడపరాదని, రాష్ డ్రైవింగ్ చేయరాదని, సెల్ఫోన్ డ్రైవింగ్ చేయరాదని, ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించాలని, కారు నడిపేవారు సీట్ బెల్ట్ ధరించాలన్నారు. సైబర్ నేరగాల పట్ల జాగ్రత్తగా ఉండాలని , సైబర్ నేరానికి గురైతే 1930 టోల్ ఫ్రీ నెంబర్ కు సమాచారం ఇవ్వాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వాహన దారులు,విద్యార్థులు,హోంగార్డ్ గోవర్ధన్ రెడ్డిలతో పాటు తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలి

- ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి

నవ తెలంగాణ - నర్వ

ప్రభుత్వ బడులలో చదువుతున్న విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలని మక్తల్ శాసన సభ్యులు వాకిటి శ్రీహరి సూచించారు. శుక్రవారం నర్వ మండలంలోని యాంకి ప్రాథమిక పాఠశాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాల స్థితిగతులను, చుట్టుపక్కల పరిసరాలను, సిబ్బంది పనితీరు, విద్యార్థుల సంఖ్య, ఉపాధ్యాయులు బోధించే విధానాన్ని పరిశీలించారు. అనంతరం సిబ్బంది వివరాలు, పాఠశాలలో చదువుతున్న విద్యార్థుల సంఖ్యను, తదితర అంశాలపై ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. మెనూ ప్రకారం భోజనాన్ని అందించాలన్నారు. పాఠశాల వసతుల కోసం ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. ఉపాధ్యాయులు సమయపాలన పాటించి విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలన్నారు.

మక్తల్ లయన్స్ క్లబ్ అధ్యక్షుడిగా డీ.వీ చారి



మక్తల్ : లయన్స్ క్లబ్ ఆఫ్ మఖ్తల్ భీమా ఇరవై రెండవ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారోత్సవం మక్తల్ పట్టణంలోని వెంకటేశ్వర గార్డెన్‌లో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. లైన్స్ క్లబ్ మఖ్తల్ 2024-25 సంవత్సరానికి గాను నూతన అధ్యక్షుడిగా డీ.వీ చారి, సెక్రటరీగా శ్రవణ్ కుమార్ రెడ్డి, కోశాధికారిగా అంజనప్రసాద్ ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి హాజరుకాగా ప్రోగ్రాం చైర్మన్‌గా గవినోళ్ల గోపాల్‌రెడ్డి, కో చైర్మన్ గా సత్యాంజనేయులు వ్యవహరించారు. క్లబ్ ఎక్స్ టెన్షన్ చైర్మన్‌గా నటరాజ్, ఇన్ స్టాలేషన్ ఆఫీసర్‌గా మహేంద్ర కుమార్ రెడ్డి, వక్తగా రాధాక్రిష్ణ పాల్గొన్నారు.ముందుగా లయన్స్ క్లబ్ వ్యవస్థాపకులు మెల్విన్ జోన్స్ చిత్రపటానికి పూజలు నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి మొక్కలు నాటారు. అనంతరం రెడ్ క్రాస్ జిల్లా చైర్మన్ నటరాజ్ ఆధ్వర్యంలో దాదాపు యాభై మంది మున్సిపల్ కార్మికులకు దుప్పట్లను పంపిణీ చేశారు. ఆ తర్వాత నూతనంగా స్థానిక మక్తల్ ఎమ్మెల్యేగా ఎన్నికైన వాకిటి శ్రీహరిరి లయన్స్ క్లబ్ తరపున శాలువా, పూలమాలలతో ఘనంగా సత్కరించారు. గత ఏడాది లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో చేపట్టిన సేవా కార్యక్రమాల గురించి లయన్ అంబాదాస్ చదివి వినిపించిన అనంతరం నూతన అధ్యక్షుడు డీవీ చారికి బాధ్యతలు అప్పగించడంలో భాగంగా గంట, గ్యావెల్‌ను అందజేశారు. అనంతరం నూతన అధ్యక్షుడిగా ఎంపికైన డీవీచారితో పాటు ఇతర కార్యవర్గంసభ్యులు శాలువా,పూలమాలలతో ఘ నంగా సత్కరించారు. ఆ తర్వాత డాక్టర్స్ డే లో భా గం గా వైద్యులు డాక్టర్ పార్వతి ప్రాణేశ్, డాక్టర్ సునీత బాలనర్సయ్య, డాక్టర్ మాధవి అనిల్ కుమార్ లను శాలువాతో సత్కరించారు. ఇటీవలే పదవీ విరమణ పొందిన ఉపాధ్యాయురాలు అరుణను లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో శాలువా, పూలమాలతో సత్క రించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ లయన్స్ క్లబ్ మఖ్తల్ కు రాష్ట్రంలోనే మంచి పేరు ఉందని, మరిన్ని సేవా కార్యక్రమాలు చేసి ఉన్నతస్థాయికి చేరుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ గుప్తా,బి.కొండయ్య, రాజుల ఆశిరెడ్డి, చంద్రకాంత్ గౌడ్, జుబేర్, బస్వరాజ్, కోళ్ళ వెంకటేష్,గవినోళ్ల జైపాల్ రెడ్డి, కావలి తాయప్ప, సూగురు జైపాల్ రెడ్డి, సుకన్య చంద్రశేఖర్, సిద్ధలింగప్ప , కట్టా వెంకటేష్, ఆడెం శ్రీనివాస్, నాగరాజ్, సాయి జ్యోతి వెంకటయ్య, పాపిరెడ్డి ,మామిళ్ల పృథ్వీరాజ్, శరణప్ప, రవికుమార్ గౌడ్, జయశ్రీ టీచర్, ప్రభావతి పాల్గొన్నారు.

ఐదుగురు బాలకార్మికులకు విముక్తి



నవతెలంగాణ - నారాయణపేట

నారాయణపేట జిల్లా పరిధిలో ఆపరేషన్ ముస్కాన్ బృందం దాడులు నిర్వహించి ఐదు మంది బాలకార్మికులను పట్టుకున్నారు. ఈ నెలలో ఇప్పటివరకు 21 మంది బాల కార్మికులను పట్టుకోవడం జరిగింది. వీరిలో 20 మంది బాలికలు, ఒక బాలుని పట్టుకోవడం జరిగింది. వీరంతా బట్టల షాపులలో, కిరాణం షాప్, మెకానిక్ షాప్ లో, హోటళ్లలో, పత్తి పొలాలలో బాల కార్మికులుగా పని చేయుచున్నారన్నారు. ఆపరేషన్ ముస్కాన్ 10 బృందం దాడులు నిర్వహించి పట్టుకొని సీ డబ్ల్యూ సీ కార్యాలయంలో అప్పగించారు. తదుపరి పిల్లలను చైల్డ్ వెల్ఫేర్ కమిటీ ముందు హాజరు పరచి పిల్లలకు వారి తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ ఇవ్వడంతో పాటు బల కార్మికులను పనిలో పెట్టుకున్న వారికి జరిమానా విధించడం, కేసులు నమోదు చేయడం జరుగుతుందని ఆపరేషన్ ముస్కాన్ 10 నోడల్ అధికారి డీఎస్పీ ఎన్. లింగయ్య తెలిపారు. బాల్యం ఎంతో విలువైనది ఈ వయసులో పిల్లలని చదువుకోని వ్వాలని, ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయులు మెరుగైన విద్య అందిస్తున్నారని, ప్రజలు పిల్లల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని వారిని బడిలో చేర్పించాలన్నారు. జిల్లాలో ఎక్కడైనా బాలకార్మికులు కనబడితే డయల్100 కాల్ చేసి పోలీసువారికి సమాచారం ఇవ్వాలని కోరారు.

కోటకొండ రూట్‌లో బస్సులను పునఃప్రారంభించాలి : పీడీఎస్‌యూ



నవ తెలంగాణ - నారాయణపేట

నారాయణపేట మండలంలోని కోటకొండ, అభంగాపూర్, బండగొండ, తిరుమలాపూర్, గనిమోనిబండ, బూనీడు గ్రామాలకు నిలిపివేసిన ఆర్టీసీ బస్సులను యథావిధిగా నడిపించాలనీ (పీడీఎస్‌యూ) జిల్లా అధ్యక్షుడు సాయికుమార్ అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని (ఆర్టీసీ డిపో) ఎదుట ఆధ్వర్యంలో విద్యార్థులతో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కోటకొండ,అభంగాపూర్, బండగుండ, గనీమోనిబండ , తిరుమ లాపూర్, బూనీడు గ్రామాల నుంచి రోజు నారా యణపేట జిల్లా కేంద్రానికి విద్యను అభ్యసించడానికి వందల మంది విద్యార్థులు వస్తుంటారని పేర్కొన్నారు.రోడ్డు పనులు నడుస్తున్నాయనే సాకుతో ఆర్టీసీ అధికారులు బస్సులను నిలిపివేయడంతో జిల్లా కేంద్రానికి విద్యను అభ్యసించడానికి వస్తున్న విద్యార్థులకు రవాణా సౌకర్యం లేక చాలా ఇబ్బందులు పడుతున్న పరిస్థితి ఏర్పడిందని అన్నారు. విద్యార్థులు ప్రైవేటు వాహనాలలో , టూ వీలర్‌ల పై వస్తున్న పరిస్థితి ఏర్పడిందని, నిలిపివేసిన బస్సులను యథావిధిగా పునఃప్రారంభించాలని కోరారు. గతంలో పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో ఆర్టీసీ డీఎం మేనేజర్ లక్ష్మిసుధాకు రిఫండేషన్‌కు ఇవ్వడం జరిగిందని, అయినా స్పందించడంతో శుక్రవారం విద్యార్థులతో కలిసి డిపో ముందు ధర్నా నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఆర్టీసీ డీఎం సెలవుల ఉండడంతో ఫోన్ ద్వారా మాట్లాడడం జరిగిందని అన్నారు. రెండు రోజుల్లో ఆ రూట్ లో రోడ్డును పరిశీలించి బస్సును పునర్ ప్రారంభిస్తామని చెప్పడంతో విద్యార్థులు ధర్నా విరమించారు.రెండు, మూడు రోజుల్లో ఆ గ్రామాలకు బస్ సర్వీసులను నడిపించాలని లేనిపక్షంలో విద్యార్థులతో ఆందోళనలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పీడీఎస్‌యూ జిల్లా సహాయ కార్యదర్శి వెంకటేష్, నాయకులు మహేష్, మెయిపాల్, లక్ష్మణ్, ప్రవీణ్, నవీన్, వెంకటేష్, ప్రసాద్, అనిల్, రాజు, సుశాంత్, త్రివేణి, అఖిల, ప్రసాద్, రాజు,రమేష్, విఠల్, అనురాధ, అనిత, అనూషతో పాటు విద్యార్థులు పాల్గొన్నారు.

మొహర్రంను శాంతియుతంగా జరుపుకోవాలి

- ఇన్‌చార్జ్ ఎస్ఐ నవీద్



నవ తెలంగాణ - ఊట్కూర్

మొహర్రం పండుగను శాంతియుతంగా జరుపుకోవాలని ఇన్‌చార్జ్ ఎస్ఐ నవీద్ అన్నారు. శుక్రవారం మండలంలోని చిన్నపొర్ల గ్రామంలో పీర్ల మజీద్ లను ఉట్కూర్ ఇన్చార్జి ఎస్ఐ నవీద్ పరిశీలించారు . చినపొర్ల గ్రామంలో 15వ తేదీన పీర్ల ఊరేగింపు ఉన్నందున ఆర్గనైజర్స్ కి భద్రతాపరమైన సూచనలు చేశారు. పీర్ల ఊరేగింపు సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా కలిసిమెలిసి పండుగ జరుపుకోవాలని, ప్రజలకు ఎలాంటి ఇబ్బం దులు లేకుండా పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. పండుగను సామరస్యంగా జరుపుకోవాలని సూచించారు.

బాధిత కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే

నర్వ : గత పది రోజుల క్రితం పురుగుల మందు సేవించి యాంకి గ్రామానికి చెందిన బజారు గోపాల్ రెడ్డి మృతి చెందాడు. శుక్రవారం బాధిత కుటుంబ సభ్యులను మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి పరామర్శించారు.శుక్రవారం దశదినకర్మ కార్యక్రమంలో పాల్గొని నివాళులర్పించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. గోపాల్ రెడ్డి మరణించడం కుటుంబానికి తీరని లోటు అన్నారు. కుటుంబ సభ్యులు అధైర్య పడకుండా ఉండాలని భరోసా ఇచ్చారు. గోపాల్ రెడ్డి కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉండి అన్ని విధాలుగా సహకరించేందుకు కృషి చేస్తామన్నారు. ఎమ్మెల్యే వెంట జీ. వెంకట్ రెడ్డి, జనార్ధన్, నాయకులు ఉన్నారు.



ఎస్జీటీ ఉపాధ్యాయులను రిలీవ్ చేయాలని వినతి



మక్తల్ : బదిలీ అయిన ఎస్జీటీ ఉపాధ్యాయులను వెంటనే రిలీవ్ చేయాలని చంద్రకళకు వినతిపత్రం అందజేశారు. శుక్రవారం మక్తల్ మండలంలోని కర్ని గ్రామంలోనీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురు,శుక్రవారాల్లో కాంప్లెక్స్ సమావేశాలు నిర్వహించారు. ఉపాధ్యాయుల బదిలీల కోసం ఎన్నో సంవత్సరాలుగా ఎదురు చూసినా ఎస్జీటీ ఉపాధ్యాయులకు బదిలీ జరిగిన కూడా అధికారులు రిలీవ్ చేయక పోవడం, విద్యాశాఖ అధికారుల నిర్ణయంతో ఉపాధ్యాయులు నిరుత్సాహానికిలోను కావడం జరిగిందని ఉపాధ్యాయులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు అకడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ విద్యాసాగర్, మండల నోడల్ ఆఫీసర్ అనిల్ గౌడ్, కాంప్లెక్స్ ప్రధానోపా ధ్యాయులు వెంకటయ్య గౌడ్, వివిధ ఉపాధ్యాయ సంఘాల నాయకులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లో ..

రెగ్యులర్ ఉపాధ్యాయులను నియమించాలి

నవతెలంగాణ - ధన్వాడ

మంత్రోని పల్లి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలకు రెగ్యులర్ ఉపాధ్యాయులను నియమించాలని సీపీఐ నారాయణపేట జిల్లా కమిటీ సభ్యులు పీ . వెంకటేష్ కోరారు. శుక్రవారం సీపీఐ పార్టీ ఆధ్వర్యంలో పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధన్వాడ మండల పరిధిలోని మంత్రోని పల్లి గ్రామ ప్రభుత్వ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో రెగ్యులర్ ఉపాధ్యాయులు నియమించాలని కలెక్టర్,డీఈఓ లను కోరారు.మంత్రోని పల్లి గ్రామంలో ప్రభుత్వ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో 60 మంది పైగా విద్యార్థులు ఉన్నారన్నారు. గతంలో ఇక్కడ పనిచేసిన ఉపాధ్యాయులు ప్రమోషన్ పై బదిలీ కావడం జరిగిందని, గత 20 రోజులు గడుస్తున్న పాఠశాలకు ఉపాధ్యాయులు సక్రమంగా హాజరు కావడం లేదని గ్రామస్తులు విన్నవించినట్లు ఆయన తెలిపారు. ఉపాధ్యాయులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే సీపీఐ పార్టీ ఆధ్వర్యంలో మంత్రోని పల్లి గ్రామస్తుల, పాఠశాల విద్యార్థుల ఆధ్వర్యంలో నారాయణపేట జిల్లా కలెక్టర్ కార్యాలయం, డీఈఓ కార్యాలయం ముట్టడిస్తామని హెచ్చరించారు.

మత్తు పదార్థాల నిర్మూలనకు కృషి చేయాలి

- అదనపు కలెక్టర్ ముసిని వెంకటేశ్వర్లు



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

మత్తు పదార్థాల నిర్మూలనకు అన్ని శాఖల అధికారులు సమిష్టిగా కృషి చేయాలని, ఉన్నత పాటశాలలు, కళాశాలల్లో యాంటి డ్రగ్ కమిటీలు ఏర్పాటు చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ముసిని వెంకటేశ్వర్లు అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టర్ కార్యాలయంలోని తన ఛాంబర్‌లో మాదక ద్రవ్యాల నిర్మూలనకు సంబంధించి సంబంధిత అధికా రులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ అన్ని ఉన్నత పాఠశాలలు, కళాశాలల్లో డ్రగ్స్ నివారణకు 5 గురు సభ్యులతో కమిటీలను ఏర్పాటు చేసి తగు చర్యలు తీసుకోవాలన్నారు. కలెక్టరేట్ లో జరి గిన జిల్లా స్తాయి "నార్కో కోఆర్డినేషణ్ కమిటీ" సమావేశంలో పాల్గొన్న విద్య శాఖ, పోలీస్ శాఖ, ఎక్సైజ్, వెల్ఫేర్, వ్యవసాయ శాఖలు సమన్వయంతో పనిచేసి జిల్లాలో డ్రగ్స్ నిర్మూలనకు కృషి చేయాలన్నారు. మాదక దవ్యాల నియంత్రణకు ప్రజల్లో విస్తృత ప్రచారం చేసి అవగాహన కల్పించాలన్నారు. ప్రత్యే కంగా రైల్వే స్టేషన్, బస్ స్టేషన్లలో గట్టి నిఘా పెట్టాలన్నారు. ఈ సమా వేశంలో ఎక్సైజ్ సూపరింటెండెంట్ అరుణ్ కుమార్, వ్యవసాయ శాఖ అధికారి కే.వెంకటలక్ష్మి ఇంటర్మీడియట్ నోడల్ అధికారి ఎం.హృదయ రాజు, జిల్లా సంక్షేమ శాఖ అధికారిణి కే.సుధారాణి, వైద్య శాఖ అధికారి డాక్టర్ జీ. రాజు, సెక్టోరల్ ఆఫీసర్ ఎస్తేరు రాణి, ఎం.ఎ.ఎల్.డీ. అసిస్టెంట్ ప్రొఫెసర్లు హెచ్. నరసింహులు, వీ. మనోజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఇంటింటా ఇన్నోవేషన్‌లో..

ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి

- ఎంపీడీఓ చెన్నయ్య



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

గ్రామీణ ప్రాంత ఆవిష్కరణలకు సాధికారిత కల్పిచడం లక్ష్యంగా పెట్టుకున్న ఇంటింటా ఇన్నోవేషన్ కార్యక్రమంలో భాగంగా అన్ని వర్గాల ప్రజలు భాగస్వాములను కావాలని ఎంపీడీఓ చెన్నయ్య పిలుపునిచ్చారు. శుక్రవారం ఎంపీడీఓ గద్వాల కార్యాలయ సమావేశను హాల్లో 'ఇంటింటా ఇన్నోవేటర్ 2024' అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో నివసిస్తున్న వారు వారిలోని అద్భుతమైన ఆలోచనలు, ప్రాజెక్టులను సమర్పించే విధంగా ఈ కార్యక్రమం నిర్వహించాలని చూచించారు. ఈ అవకాశాన్ని అర్హత ఉన్న ఆవిష్కర్తలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఆవిష్కర్తలు తమతమ దరఖాస్తులను 9542746728 వాట్సాప్ ద్వారా ఆగస్టు 3వ తేదీలోగా పంపించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ చెన్నయ్య, టీఎస్ఐసీ డిస్ట్రిక్ట్ ఇన్నో వేషన్ కోఆర్డినేటర్ జగదీష్, గద్వాల్ మండలంలోని అన్ని గ్రామ పంచాయతీ సెక్రటరీలు పాల్గొన్నారు.

విద్యార్థినులకు సైకిళ్ల పంపిణీ



నవతెలంగాణ - జోగులాంబ గద్వాల

కెనరా బ్యాంక్ ఆఫీసర్స్ అసోసియేషన్ మహబూబ్ నగర్ యూనిట్ ఆధ్వర్యంలో జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని బాలికల ఉన్నత పాఠశాలలో చదువుతున్న తల్లిదండ్రులు లేని అమ్మాయిలకు ఉచిత సైకిళ్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బ్యాంక్ అధికారులు మాట్లాడుతూ విద్యార్థినులు చాలామంది కాలినడకతో ఐదు కిలోమీటర్ల దూరం నుంచి ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు వచ్చి చదువుకుంటున్న పరిస్థితి ఉందని పేర్కొ న్నారు. గుర్తుతెలియని వ్యక్తులను లిఫ్ట్ అడగడం ద్వారా జరగ రానిది జరిగితే అయ్యో పాపం అనుకునే దానికన్నా తమ వంతు సహాయం చేసేందుకు ముందుకు వచ్చామని పేర్కొన్నారు. రక్తదానం, టాయిలెట్స్ నిర్మించడం తదితర కార్యక్రమాలు ఎన్నో సోషల్ ఆక్టివిటీస్ చేస్తామని ఈ సందర్భంగా పేర్కొన్నారు. గద్వాలలో మొదటిసారి సైకిల్స్ పంపిణీ కార్యక్రమాన్ని చేయడం జరిగిందని, అలాగే కెనరా బ్యాంక్ విద్యా జీవన స్కీం కొరకు పిల్లల వివరాలు సేకరించడం జరిగిందని జైకర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ మెంబర్స్ రవి, ప్రవీణ్, అభిమన్యు, వి ఫర్ గద్వాల్ టీం సభ్యులు పాల్గొన్నారు.

ఇంటింటికీ మొక్కల పంపిణీ





నవ తెలంగాణ - ఉండవల్లి

హరితహారం మొక్క నాటే కార్యక్రమంలో అధికారులు ఇంటింటికి మొక్కలు నాటే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. శుక్రవారం మానవపాడు మండల కేంద్రంలోని ఇంటింటికి మొక్కను అందించి మొక్కలను కాపాడే బాధ్యత ఇంటి యజమానికే అప్పగించారు. పూల మొక్కలు పండ్ల మొక్కలు ఉపయోగాలు గురించి అధికారులు వివరించారు. మంచి ఆక్సిజన్ ముక్కల ద్వారా వస్తుందని ప్రతి ఇంటికి మొక్క ఆరోగ్యానికి మంచిదని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి అంజిరెడ్డి సూపర్డెంట్ రామకృష్ణ స్థానికులు పాల్గొన్నారు.

సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

గద్వాల మండల వివిధ గ్రామాలలో సీఎం సహాయ నిధికి నమోదు చేసుకున్న వారికి సీఎం సహాయనిధి ద్వారా మంజూరైన చెక్కులను శుక్రవారం గద్వాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి చేతుల మీదుగా లబ్దిదారులకు అందజేశారు. గద్వాల మండలానికి చెందిన 15 మంది లబ్ధిదారులకు రూ.2,98,500 మంజూరయ్యాయి. ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా డైరెక్టర్ సుభాన్, మాజీ ఎంపీపీ ప్రతాప్ గౌడ్, జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గడ్డం కృష్ణారెడ్డి రమేష్ నాయుడు, కాంగ్రెస్ నాయకులు గోపీ రెడ్డి, నరసింహారెడ్డి, అశోక్ రెడ్డి, లక్ష్మీకాంత్ రెడ్డి, రాధాకృష్ణ రెడ్డి, నీలేశ్వర్ రెడ్డి, సత్యనారాయణ, మన్యం స్వామి, కేశవరెడ్డి, బాల కృష్ణా రెడ్డి, బాబు రెడ్డి, జగన్మోహన్ రెడ్డి, గోపాల్, పూడూరు చిన్నయ్య, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

హామీలను అమలు చేయాలి

- బీజేపీ మతోన్మాద చర్యలను అడ్డుకోవాలి
- ప్రజా సమస్యలపై కార్యకర్తలు నిరంతరం పోరాడాలి
- సీపీఐ(ఎం) రాష్ట్ర నాయకులు ఎం.వీ రమణ

నవతెలంగాణ - జోగులాంబ గద్వాల

కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సందర్భంగా ప్రజలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని సీపీఐ(ఎం పార్టీ రాష్ట్ర నాయకులు ఎం.వీ రమణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం సీపీఐ(ఎం) జిల్లా కార్యాలయంలో జీకే ఈదన్న అధ్యక్షతన జరిగిన సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మా ట్లాడారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఏడు నెలలు గడుస్తున్నా ఇచ్చిన హామీలు పూర్తిస్థాయిలో అమలు చేయలేకపోయారని, ఇప్పటికైనా ప్రభుత్వం హామీల అమలుకు వెంటనే కృషి చేయాలని అన్నారు. రైతు బంధు, రైతు రుణమాఫీ విషయంలో ప్రభుత్వం స్పష్టమైన వైఖరి ముందుగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. రైతు సదస్సుల పేరుతో కాలయాపన చేస్తున్నారని, వెంటనే రైతాంగానికి రుణమాఫీ రైతుబంధు డబ్బులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కేంద్రంలో సంకీర్ణ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక బీజేపీ మతోన్మాద చర్యలను తీవ్రతరం చేసిందని, మతం పేరుతో ప్రజలపై దాడులు పెరిగిపోయాయని, బీజేపీ, ఆర్ఎస్ఎస్ చేస్తున్న ప్రయత్నాలను ప్రజలు తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. ప్రజల మధ్య విద్వేషాలు సృష్టించే మతోన్మాద చర్యలను సీపీఐ(ఎం) తీవ్రంగా ఖండిస్తోందని అన్నారు. రాష్ట్రంలో గెలిచిన బీజేపీ నాయకులు విభజన హామీలను ఎందుకు అమలు చేయడం లేదో కేంద్రాన్ని నిలదీయాలని అన్నారు. బీజేపీ మతోన్మాద విధానాలతో పాటు ప్రజా వ్యతిరేక ఆర్థిక విధానాలకు వ్యతిరేకంగా పోరాడాలని కార్యకర్తలకు పిలపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక లోటు పేరుతో సంక్షేమ పథకాలకు కోతలు పెడితే సహించేది లేదని అన్నారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఏ.వెంకటస్వామి మాట్లాడుతూ జిల్లాలోని మెడికల్ కళాశాలలో తక్షణమే తరగతులు ప్రారంభించాలని, అలంపూర్ చౌరస్తా లోని ప్రభుత్వ ఆసుపత్రిని వెంటనే ప్రారంభించాలని డిమాండ్ చేశారు. వర్షాకాల సీజన్ ప్రారంభమైనందున అన్ని పీహెచ్‌సీలలో ఖాళీగా ఉన్న వైద్య సిబ్బందిని వెంటనే నియమించి రోగులకు కావలసిన అన్ని రకాల మందులను అందు బాటులో ఉంచాలని డిమాండ్ చేశారు. భారత్ మాల రహదారి నిర్మాణంలో భూములు కోల్పోయిన రైతులందరికీ నష్ట పరిహారం పెంచి ఇవ్వాలని డిమాండ్ చేశారు. జిల్లా విద్యాధికారులు ప్రైవేటు పాఠశాలలపై నియంత్రణ పెరగాలని, ప్రయివేటు యాజమాన్యాలు పెంచుతున్న విపరీత ఫీజులతో ప్రజలు కార్మిక వర్గం తీవ్రంగా నష్టపో తుందని ఆవేదన వ్యక్తం చేశారు. అలంపూర్‌లో ప్రభుత్వ డిగ్రీ కళాశాలను వెంటనే ప్రారంభించి కళాశాల వసతి గృహాల తరలింపు జీవోను వెంటనే వెనకకు తీసుకోవాలని అన్నారు. అయిజలో నూతన వసతి గృహాలను ప్రారం భించాలని డిమాండ్ చేశారు. మండలాల్లో ఉన్న కార్యకర్తలు స్థానికంగా ప్రజలు ఎదుర్కొంటున్న ప్రజా సమస్యల పరిష్కారంలో కార్యకర్తలు ముందుండి పోరాడాలని పిలుపు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు రేపల్లె దేవదాసు, జీ.రాజు, పరంజ్యోతి, వీ.వీ నరసింహ, మద్దిలేటి, నర్మద ఉప్పేర్ నర్సింహ, రమేష్ తదితరులు పాల్గొన్నారు.



ఉపాధ్యాయ వృత్తి ఉన్నతమైంది

- మాజీ జెడ్పీ చైర్‌పర్సన్, కాంగ్రెస్ గద్వాల ఇన్‌చార్జీ సరిత



మల్దకల్ : అన్ని వృత్తులకంటే ఉపాధ్యాయ వృత్తి ఉన్నతమైనదని మాజీ జెడ్పీ చైర్‌పర్సన్, కాంగ్రెస్ గద్వాల ఇన్‌చార్జీ సరిత అన్నారు. శుక్రవారం మండలంలోని అమరావాయి గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదోన్నతులు పొందిన, బదిలీపై వెలుతున్న ఉపాధ్యాయులకు ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిలగా హాజరయ్యారు. బదిలీపై వేరే పాఠశాలకు వెలుతున్న ఉపాధ్యాయులకు ఆత్మీయ వీడ్కోలు పలుకుతూ, స్వాగత సన్మాన కార్యక్రమంలో మాజీ జెడ్పీ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇన్ చార్జీ, పాఠశాల ప్రధానో పాధ్యా యులు నరేష్, ఉపాధ్యాయులు, పాఠశాల విద్యార్థు లతో కలిసి ఉపాధ్యాయులను పూలమాల, శాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లా డుతూ ప్రతి ప్రభుత్వ ఉద్యోగికి బదిలీ సహజమేనని, పని చేసిన చోట మంచి పేరు సంపాదించు కోవాలన్నారు. విద్యార్థుల అభ్యున్నతికి అహర్నిశలు శ్రమించి వారి బంగారు భవిష్యత్ కు బాటలు వేసిన ఉపాధ్యాయులు పాఠశాలను వీడి బదిలీపై వెలుతున్న సందర్భంగా వారికిదే ఆత్మీయ వీడ్కోలు పలకడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్ర మంలో ధరూర్ మండల మాజీ జెడ్పీటీసీ పద్మ వెంకటేశ్వర రెడ్డి, మాజీ ఎంపీటీసీ అలివేలమ్మ, అమరావాయి కృష్ణారెడ్డి, జెడ్పీ హైస్కూల్ ప్రధానోపా ధ్యాయులు నరేష్, మాజీ సర్పంచ్ పద్మమ్మ ధోని ఆంజనేయులు, కుర్వ శ్రీనివాసులు, తిమ్మయ్య, లక్షణ్, గోపాల్ రెడ్డి, సాగర్‌రెడ్డి,ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు..

డ్రైవర్‌కు ఆరు నెలల జైలు శిక్ష



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

ట్రాక్టర్ తో బైక్ కు టక్కర్ ఇవ్వడం ద్వారా వ్యక్తి మరణానికి కారణం అయిన కేసులో ట్రాక్టర్ డ్రైవర్ కు 6 నెలల జైలు శిక్ష, ట్రాక్టర్ ఓనర్ కు రూ.1500 జరిమానా విధిస్తూ ప్రిన్సిపాల్ జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ గద్వాల్ వెంకట హైమ పూజిత తీర్పు వెల్లడించారు. అతి వేగంగా, అజాగ్రతగా ట్రాక్టర్ నడుపుతూ ముందు వెళ్లే బైక్ ను టక్కర్ ఇవ్వడం ద్వారా బైక్ పై వెళ్లే వ్యక్తి మరణానికి కారణం అయిన కేసులో నిందితుడు ఏ.1 ట్రాక్టర్ డ్రైవర్ కు 6 నెలల జైలు శిక్ష, నిందితుడు ఏ.2 ట్రాక్టర్ ఓనర్ రూ.1,500జరిమానా విధిస్తూ శుక్రవారం ప్రిన్సిపల్ జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ గద్వాల్ వెంకట హైమ పూజిత తీర్పు వెల్లడించారు.

కేసు వివరాలు ఇలా ఉన్నాయి..

మల్దకల్ మండలం తాటికుంట గ్రామానికీ చెందిన పుట్ట స్వామి దాస్ తేది 10.05.2019 నాడు మల్దకల్ పోలీస్ స్టేషన్ కు వచ్చి ఆ రోజు తన చిన్న కుమారుడు అయిన పుట్ట ఉదయ్ కుమార్, వయసు -16 సం"లు, అదే గ్రామానికి చెందిన తోటి మిత్రులు అయిన కాషాపోగు ఇజ్రాయెల్, వయసు -17 సం "లు, చిన్న ఇజ్రాయెల్, వయసు -12 సం"ల తో కలిసి పొలం లో కలంగడి పల్లు తీసుకొచ్చేందుకు తాటికుంట స్టేజికి గ్రామానికీ చెందిన దేవదాసు బైక్ బజాజ్‌పై వెళుతుండగా అతివేగంగా, అజాగ్రత్తగా వెనక నుంచి ట్రాక్టర్ టక్కర్ ఇవ్వగ వెనుక కూర్చున్న తన చిన్న కుమారుడు పుట్ట ఉదయ్ కుమార్‌కు బలమైన రక్త గాయాలై చనిపోయాడు అని ఫోన్ ద్వారా సమాచారం రాగా తను తన కుటుంబ సభ్యులను, బంధువులను తిసుకొని అక్కడకు పోయి చూడగా తన కుమారుడు కన్ను, కణతకు బలమైన రక్త గాయమై మృతి చెందాడు. మిగతా ఇద్దరిలో ఒకరికి చేతికి గాయమైనది అని, అట్టి ట్రాక్టర్ వివరాలు తెలుసుకొనగా మాన్ దొడ్డి గ్రామానికి చెందిన ట్రాక్టర్ ట్రాలీగా ఉన్నదని తరవాత తన కుమారుడి మృతదేహాన్ని గద్వాల ప్రభుత్వా హాస్పటల్ మార్చురీకి తరలించారు. తన కుమారుడు మరణానికి కారణం అయిన వారి పై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు ఇవ్వగా పోలీసులు కేసు నమోదు చేశారు. తరవాత జిల్లా పోలీస్ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు.. విచారణ చేపట్టిన పోలీస్ అధికారులు బైక్ పై వెళుతున్న వారిని వెనుక నుంచి ట్రాక్టర్ అతి వేగంగా, అజాగ్రత్తగా వచ్చి టక్కర్ ఇవ్వగా బలమైన రక్త గాయమై మరణించినట్లు విచారణలో నిజమని తేలడంతో ట్రాక్టర్ డ్రైవర్, ట్రాక్టర్ ఓనర్ లను నిందితులుగా చేర్చడం, తదుపరి పరిశోధన పూర్తి చేసి కోర్టులో చార్జ్ షీట్ దాఖలు చేశారు. జిల్లా ఎస్పీ తోట శ్రీనివాస రావు ఆదేశానుసారం కోర్టులో కేసు ట్రయల్ సమయంలో జిల్లా అదనపు ఎస్పీ కె . గుణ శేఖర్ పర్యవేక్షణలో డీఎస్పీ సత్యనారాయణ, గద్వాల్ సీఐ భీమ్ కుమార్, మల్దకల్ ఎస్ఐ సురేష్ గౌడ్ కోర్టులో సాక్ష్యం చెప్పే విధంగా సాక్షులను మోటివేట్ చేశారు. శుక్రవారం ప్రిన్సిపల్ జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ గద్వాల్ వెంకట హైమ పూజిత కేసులో నిందితుడు అయిన ఏ.1- బోయ వెంకటేష్ తండ్రి రాముడు (18)కు 6 నెలల జైలు శిక్ష, ఏ.2- . యూ రంగా రెడ్డి తండ్రి రామ కృష్ణ రెడ్డి (34), వృత్తి - అగ్రికల్చర్, మునుగాల గ్రామం, గూడూరు మండలం, కర్నూలు జిల్లా కు రూ.1500/- రూపాయాల జరిమానా విదిస్తూ తీర్పు వెల్లడించారు. నేరస్తులకు జైలు శిక్ష పడడానికి అసిస్టంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ బీ . భవానీ ,కోర్ట్ కానిస్టేబుల్ రాం దాస్ సహకరించారు. ఈ సందర్భంగా ఎస్పీ అప్పటి ఇన్వెస్టిగేషన్ అధికారులు అయిన కృష్ణ ఓబుల్ రెడ్డి ,ప్రస్తుత ఎస్ఐ సురేష్ గౌడ్, కోర్టు కానిస్టేబుల్ రాం దాస్ ల ను జిల్లా ఎస్పీ అభినందించారు.

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుందాం

- మున్సిపల్ కమిషనర్ శశిధర్



నవతెలంగాణ - కోస్గి

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుందాం.. వ్యాధుల బారిన పడకుండా కాపాడుకుందాం.. అని మున్సిపల్ కమిషనర్ శశిధర్ అన్నారు. శుక్రవారం మున్సిపాలిటీ కేంద్రంలోని పదవ వార్డులో ఫ్రైడే డ్రై డే సందర్భంగా పర్యటించి ప్రజలకు అవగాహనను చేపట్టారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాకాలాన్ని దృష్టిలో పెట్టుకుని పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకొని సీజనల్ వ్యాధులైన మలేరియా, డెంగ్యూ వంటివి ప్రబలకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని సూచించారు. గృహాల వద్ద పరిసర ప్రాంతాల్లో పిచ్చి మొక్కలు ఉండకుండా చూడాలని, మురికి కాలువలో నీరు నిలవకుండా చెత్తను తొలగించాలని పారిశుద్ధ్య సిబ్బందిని ఆదేశించారు. వార్డులో ప్రతి ఇంటికి తిరుగుతూ అవగాహన కల్పించారు. మురికి కాలువలలో దోమల లార్వా వృద్ధి చెందకుండా ఉండుటకు ఆయిల్ బాల్స్, మురికి కాలువల వద్ద బ్లీచింగ్ పౌడర్ ను చల్లిం చారు. ప్రతి రోజూ ఆర్పీలు, జావాన్ లు ఇంటింటికీ తిరుగుతూ పరిసర ప్రాంతాలను శుభ్రంగా ఉంచుకోవాలని అవగాహన కల్పించాలన్నారు. ఇళ్లలో వాడే కుండీలలోని నీటిని రెండు రోజులకొకసారి మార్చాలని ,ఎక్కువ రోజులు నీటిని నిల్వ ఉంచకూడదని, కొబ్బరిబొండాలు,టైర్ లలో నీరు, ప్లాస్టిక్ వంటి వస్తువులు ఇళ్ల పరిసరాల్లో వుంచకుండా చూడాలని సూచించారు. ఎక్కువ కాలం నీరు నిల్వ వలన దోమలు ఉత్పత్తి అయ్యే అవకాశం ఎక్కువగా ఉందన్నారు. ఎప్పటికప్పుడు పరిసరాలు శుభ్రం చేసుకోవాలన్నారు. ప్రజలంతా కూడా తమ ఇళ్ళ వద్ద మొక్కలను సంరక్షించుకోవాలని ప్రతి రోజూ ఇంటి ఆవరణలో గల మొక్కలకు నీరు పట్టాలని తెలిపారు. పచ్చని మొక్కలతో కాలుష్యం తగ్గించవచ్చని అన్నారు.ఈ కార్యక్రమంలో పురపాలక సంఘం సిబ్బంది , ఆర్పీలు తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

- పబ్లిక్ ప్రాసిక్యూటర్ కే సురేష్ కుమార్



నవ తెలంగాణ - ధన్వాడ

ప్రతి ఒక్కరూ ప్రతి ఒక్కరూ చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని పబ్లిక్ ప్రాసిక్యూటర్ కే సురేష్ కుమార్ సూచించారు. శుక్రవారం జిల్లా న్యాయ సేవ సంస్థ లీగల్ సర్వీసెస్ ఆథారిటీ ఆధ్వర్యంలో నారాయపేట జిల్లా ధన్వాడ మండలంలో కంసాన్‌పల్లి, ఏమీనోనిపల్లి , గున్ముక్ల తదితర గ్రామాలలో వ్యవసాయ చట్టాలపై పబ్లిక్ ప్రాసిక్యూటర్ కే సురేష్ కుమార్ అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యవసాయ అధికారికి దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. అనంతరం సంబంధిత శాస్త్రవేత్తలు ఎంక్వయిరీ చేసి సంబంధిత కంపెనీలపై కేసులు నమోదు చేస్తారని తెలిపారు. ఆ తర్వాత రైతు వినియోగదారుల ఫోరంను ఆశ్రయించి నష్ట పరిహారం పొందవచ్చని తెలిపారు. అలాగే ఎవరైనా నకిలీ విత్తనాలను స్థానిక ఎరువులను అమ్ముతున్నట్లయితే రైతులు వారి సమాచారాన్ని రహస్యంగా పోలీసు వారికి తెలుపాలని కోరారు. ఉచిత న్యాయ సహాయం పొందాలనుకునే రైతులు 15100 అనే టోల్ ఫ్రీ నెంబర్‌ను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. దేశంలో పౌరులందరికీ ప్రాథమిక హక్కులని, ప్రాథమిక విధులని కల్పిస్తుందన్నారు. దేశంలోని (14 సం?రాల) లోపు బాల-బాలికలకు ఉచితంగా విద్యను అందించాలని, సాంస్కృతిక హక్కు అనేక కులాల సమాహారం, రాజ్యాంగ పరిహారపు హక్కు చెప్పినీ హక్కులన్నీ పౌరుల హక్కులన్నీ ఏ వ్యక్తి ద్వారా వ్యవస్థ ద్వారా ఉల్లంఘనకు గురికాబడితే భంగం ఏర్పడితే రాజ్యాంగ పరిహారపు హక్కు ద్వారా పౌరుడ కోర్టు ద్వారా రక్షణ పొందవచ్చునని పేర్కొన్నారు. రైతు చట్టాలు రైతులకు సంబంధించి నాలుగు చట్టాలు ఉన్నాయన్నారు. విత్తనాల చట్టం, ఎరువులు పురుగుల మందు చట్టం, వినియోగ దారుల రక్షణ చట్టం, నిత్యావసరాలు సరుకుల చట్టం, దీనికి సంబంధించే డీలర్ గానీ ఇతరులు గానీ బండికి సంబంధించిన లైసెన్స్‌ను కలిగి వుండాలని, లేదంటే చట్టం వారిని శిక్షిస్తుందన్నారు. మైనర్ (18 సం?రాలలోపు బాల బాలికనులు ఏ వాహనాలు నడుపకూడదని, అలా నడిపిస్తే పిల్లలకు కాకుండా ఆ బండి యజమానికి శిక్ష పడుతుంది ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమములో, గ్రామాల స్పెషల్ ఆఫీసర్స్ మల్లేష్, పంచాయత్ సెక్రెటరీ లక్ష్మి సైమన్, డీ శ్రీనివాస్ గౌడ్, పోలీస్ అధికారులు బాలస్వామి, వెంకట కమల దేవి, గ్రామస్తులు పాల్గొన్నారు.

60 క్వింటాళ్ల పీడీఎఫ్ బియ్యం పట్టివేత

నవతెలంగా - గట్టు

60 కింటల పీడీఎస్ బియ్యం పట్టుబడిన ఘటన శుక్రవారం చోటుచేసుకుంది. నమ్మదగిన సమాచారం మేరకు.. గట్టు ఎస్ఐ కేటీ మల్లేష్ వివరాల ప్రకారం.. కృష్ణు డు , హెచ్ జీ కృష్ణ శుక్రవారం తెల్లవారు జామున ఉదయం నాలుగు గంటల సమయంలో బలిగెర చెక్పోస్టు దగ్గర వాహనాలు తనిఖీ చేస్తుండగా అయిజ నుంచి రాయచూరుకు వెళ్లే 3 బొలెరో వాహనాలు రాగా వాటిని ఆపి తనిఖీ చేశారు. టీఎస్ 33 టి 3661, టీఎస్07 యూఎస్ 5466 , టీఎస్ 07 యూజే9551 వాటి నిండా పీడీఎస్ బియ్యం ఉన్నాయని గుర్తించారు. బొలెరో వాహనాలతో పాటు ఐదుగురిని పోలీస్ స్టేషన్ కు తరలించారు. అనంతరం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు. ఈ మూడు బొలెరో వాహనాలలో దాదాపు 60 కింటళ్ల పీడీఎఫ్ బియ్యం ఉన్నట్లు తెలిపారు .

